

అతిధి

భారతీయ సినిమా, విశ్లేషణ

తెలుగు సినిమా, దర్శకులు, బంగారుపిచిక, బాపు, బాపు-రమణ, రమణ, సాక్షి, bapu, bapu ramana, films of bapu, ramana

8 comments




# మా సినిమాలు:బాపు-మొదటి భాగం

Like Share 24 people like this. Be the first of your friends.

ప్రముఖ రచయిత, నిర్మాత శ్రీ ముళ్ళపూడి వెంకట రమణగారు 23వ తేది రాత్రి చెన్నైలో పరమపదించారు.

కొన్ని దశాబ్దాలుగా బాపురమణ అంటే ఒకటే పేరుగా చెలామణి అయిన ఈ జంట ఇక జంట కాదు. సీగానపెసూనాంబ లేని బుడుగులా, సీత జాడ తెలియని రాముడిలా, రెండుజళ్ళసీత



75 సంవత్సరాల తెలుగు చిత్ర యజ్ఞంలో మేము వ్రేల్చిన సమిధలు అంటూ బాపు గారు చెప్పుకొచ్చిన తమ సినిమా విశేషాలు. ఇక్కడ 'మేము ' అంటే .....

ఓ జమీందారీ గ్రామంలో ఓ రైతుకి ఒకే ఆవుండేదిట. నీదగ్గర పాడి ఎంత అని అడిగితే దొరగారివీ నావీ కలిపి వందా అనేవాట్ట. 'మేమూ' అంటే 99 ఆవులూ రమణ గారివి.

> సంతకం అక్కర్లేని చిత్రకారుడు, టైటిల్ కార్డ్ అక్కర్లేని చలనచిత్ర దర్శకుడు, శ్రీ బాపు తన కదలని, కదిలే బొమ్మలతో ఎనలేని భావాలను అలవోకగా ప్రకటించినా, తన సినిమాల గురించి అరుదుగా మాట్లాడే 'మితభాషి.' మొదటిసారిగా తన చిత్రాల సిత్రాలను పాఠకుల ముందు పరుస్తున్నారు. ఆస్వాదించండి....

> నవతరంగం లో ఈ వ్యాసాల సీరీస్ ను ప్రచురించే అవకాశం కల్పించిన తెలుగునాడి సంపాదకులకు, మా తెలుగు (తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ – *TAL*, ) సంపాదకులకు, కళాధర్ బాపు (బాపు బొమ్మ)గారికి మరియు మనందరికీ వారి సినిమాల గురించి తెలుసుకునే అవకాశం కల్పించిన బాపు-రమణ లకు హృదయపూర్వక ధన్యవాదాలు.

______*______




## నవతరంగం సీరీస్

అడూర్ తో ముఖాముఖి
జాతీయ చలనచిత్ర పురస్కారాలు
డాక్యుమెంటరీ సినిమా
తెలుగు సినిమా దశ, దిశ
నవతరంగం-ఫిల్మ్ స్టడీస్
పిల్లిని-రక్షించండి
ప్రపంచ చిత్ర చరిత్ర
మా సినిమాలు:బాపు

Search

## Recent Comments

**Telugu Cinema News**: Chala Manchi article rasaru...I think meru chala research ch...

**సుజాత**: చాలా బాగా రాశారు. సిని□□...

**Srinivas**: బూతు చిత్రాలు ఇంకా రావ...

**Indian Minerva**: పోయిన వారమే దొరికింది ...

**సత్య**: సినిమా చూడకముందు నెట్ ...

**sivajikcvag@gmail.com**: sir, i like ur attemt and you are educating with good hollyw...

**umamaheswar**: Request you all to read "Pakudu Rallu" telugu novel by Dr. R...

మా సినిమాలు

పరిచయం:నా గురించి నేను చెప్పకోకూడదుగానీ- ఆంధ్ర ప్రేక్షక మహాశయుల హృదయాల్లో నాకొక ప్రత్యేక స్థానం ఉందని గర్వంగా చెప్పకొంటున్నాను. ఆంధ్ర ప్రేక్షక మహాశయులందరూ కాదనుకోండి- ఒక ఉత్తమయిల్లాలు. ఆవిడ భర్తతో తప్ప సినిమాకి వెళ్ళదు. నా సినిమా రాగానే భర్తతో, 'ఏవండీ బాపుగారి సినిమా రిలీజయింది, ఇవాళ మొదటాట కెడదామండీ,' అనేది. ఆయన 'ఇవాళ శుక్రవారం కదే.రేపొది వారం వెడదాం' అనేవారు. ఆవిడ, 'అంతవరకూ ఉండదండీ,' అని కంటనీరు తుడుచుకొనేది.



సాక్షి: మంచి కథ, అంతకు మించిన స్క్రిప్టు వుంటే , ఆ ఉత్సాహం ఉన్న ఎవరైనా డైరెక్టరయిపోవచ్చు అనడానికి నేను ప్రత్యక్ష సాక్షిని. 1967 లో సాక్షి తీసేముందు అనేక సినిమాలు చూసి ఉండడం తప్ప ఎవరి వద్ద దర్శకత్వ శిష్యరికం చేసుకోలేదు. సాక్షి మొత్తం, మా మిత్రులు శ్రీ రామచంద్రరాజుగారి పులిదిండి గ్రామంలో తీశాం. షూటింగు వారంరోజులుందనగా మామిడితోటలో కూచోబెట్టి క్లోజ్ షాటూ, సజెషన్ షాటూ లాటివి ఎలా తీయాలో చెప్పిన గురువు కబీరుదాసుగారు (శ్రీ ఆదుర్తి వద్ద అసిస్టెంటు).

రమణగారి స్క్రిప్టు ప్రతి సీనూ విజువలైజ్ చేసుకొని, లొకేషన్ & యాక్షన్ తో సహా వుంటుంది. స్టార్టు, కట్టు చెప్పడమే ప్రతిభ. సాక్షి సినిమా కథ డైలాగుల వల్ల నిలిచింది గానీ, పాత్రల నటనలో నాటకీయత, ఓవరాక్షన్ లేకుండా చూడవలసిన దర్శకుని బాధ్యత బొత్తిగా కనిపించదు. నా గాడ్ ఫాదర్ అయిన ఒక దొరగారు, "If our people see it, they will laugh at the wrong places" అన్నారు. కానీ మొత్తం సినిమా ఔట్ డోర్ లో నాచురల్ సరౌండింగ్స్ తీశామన్న తృప్తి. మా ఫ్రెండు బి.వి.యస్. రామారావు పులిదిండిలోనే ఒక గుడిసె సెట్ వేశాడు. (అప్పుడు మాకు డైరెక్టరూ, డ్యాన్సు డైరెక్టరూ అంటూ లేరు. నటులు కూడా మా ఆఫీసుకొచ్చి షూటింగుకి వెళ్ళేముందు రిహార్సల్స్ చేసేవారు.) ఆ సెట్ ఎంత బాగా వేశాడంటే ఊళ్ళో పాడుపడిపోయిన ఇంటివారికి కొత్తవి కొనిచ్చి ఆ పాత ద్వారబంధాలు తెచ్చి కట్టాడు.

పులిదిండి లాంటి కుగ్రామానికి ARC and BRUTE లాంటి లైట్లు తెప్పించారు సెల్వరాజ్ గారు. అవి మోసే లారీకి కాలవపక్క రోడ్డు పట్టకపోతే కొమ్మలు కొట్టి మరీ దారి వేశాం. మొదటి రోజు షూటింగు వేణుగోపాలస్వామి గుడిలో (ఇక్కడే కృష్ణగారు, విజయనిర్మలగారు పెళ్ళి చేసుకొన్నారు) అమ్మకడుపు చల్లగా....అత్త కడుపు చల్లగా....బతకరా బతకరా పచ్చగా...అన్న ఆరుద్రగారి పాటతో మొదలెట్టాం. మధ్యాహ్నం నాలుగింటికల్లా పాట అయిపోయింది. మొత్తం పంతొమ్మిది రోజుల్లో షూటింగు పూర్తయింది.

ఎన్ని రోజుల్లో తీస్తే అన్ని పూటలే ఆడుద్ది అని పెద్దలు దీవించడం వల్ల దాని డబ్బు దానికొచ్చేసింది.

విజయనిర్మల చెరువొడ్డున దిగులుగా కూచుని చెర్లో రాళ్ళేస్తున్న కృష్ణతో- రాయి బుడుంగుమని పడిన చుట్టూరా అలలు చూపించి, "సెర్లో రాయేస్తే సెరువంతా కదులుద్ది. మంచి మడిసిని కొడితే ఊరంతా తగులుద్ది," అంటుంది. గూండాని ఎదిరించడానికి సాయం చేయడానికి భయపడి ఊరంతా తలుపులేసుకుంటే నిర్మల, "పక్కిల్లు అంటుకున్నప్పడు మనిల్లు తలుపులు వేసేసుకుంటే మనం క్షేమంగా ఉంటామా," అని నిలదీస్తుంది.

పబ్లిసిటీ డిజైన్లు బాగా వచ్చాయి. సినిమా కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ ఒక లక్షా ఎనభై వేలు.

మా శ్రేయోభిలాషి అక్కినేని నాగేశ్వరరావుగారు- "మీ మొదటి పిక్చరు హిట్టవపోవడం నాకు ఆనందంగా ఉంది. అయితే, మొదట్లోనే కళ్ళు నెత్తికెక్కే ప్రమాదం ఉండేది,' అన్నారు.



బంగారుపిచిక: రెండో సినిమా బంగారుపిచిక. కథ లైను విని రమణగారు వద్దంటూన్నా పట్టుబట్టి తీయించాను. ఫలితం తెలిసినదే. స్టూడియోలో కాకుండా ఇళ్ళలో తీద్దామని ఆశపడితే మా కెమెరామన్ తలుపులూ, కిటికీలు మూసేసి బైటనుంచి లైటొచ్చే మిగతా చోట్లకంతా నల్ల కాగితం అంటించేశాడు. నటుల మీద మొహం పగిలే రిఫ్లెక్టర్లు- వాళ్ళు వేడికి కళ్ళు చికిలిస్తూ నటించడం. మొత్తం ఫార్ములా తయారయింది. లాభనష్టాలు చూసుకుంటే ఆరుద్రగారి అద్భుతమైన పాటలకి, కె.వి.మహదేవన్ మరింత అద్భుతమైన వరసలు కట్టారు. ఇదే కథ పాతికేళ్ళ తరువాత పెళ్ళికొడుకు పేర తీసి ఆ ఒక్క ఫ్లష్ పాయింటు కూడా లేకుండా జాగ్రత్తపడ్డాను. ఈ సినిమా తీయద్దని ఈ మాట నేనన్నాను.

సీన్ తీసే ముందు రోజు అసిస్టెంట్ డైరెక్టరు-స్క్రిప్టు చూసి కావలసిన స్పెషల్ ప్రాపర్టీస్ (అంటే


భగవంతం: అంతరిక్షపు వీధిలో ఎదు□...

నాగరాజ్: ఓ చక్కని సినిమా గురించ...

సూర్య ప్రకాష్ జోశ్యుల: చాలా కాలం క్రితం చూసిన...


## నవతరంగం రచయితలు


అతిథి

అరిపిరాల సత్యప్రసాద్

కొత్తపాళీ

గీతాచార్య వేదాల

చక్రధర్

జోశ్యుల సూర్యప్రకాశ్

హరికృష్ణ మామిడి

మేడేపల్లి శేషు

రాకేశ్వర రావు

రాజశేఖర్

రాజేంద్ర కుమార్ దేవరపల్లి D

ఆనంద్ వారాల

వెంకట్ ఉప్పలూరి

వెంకట్ శిద్దారెడ్డి

శంకర్ కేశనకుర్తి

సైఫ్ అలి గోరే సయ్యద్

సౌమ్య

మహేశ్ కుమార్ K

పూర్ణిమ తమ్మిరెడ్డి

Snigdha Nanduri

V Chowdary Jampala


## విషయసూచిక


చలన చిత్రోత్సవాలు (156)

అవార్డులు (45)

చూడదగ్గ చిత్రాలు (77)

డైరీ (19)

ఫిల్మ్ క్లబ్ (22)

ఫిల్మ్ మేకింగ్ (59)

ఎడిటింగ్ (10)

దర్శకత్వం (28)

సినిమాటోగ్రఫీ (24)

ఫిల్మ్ స్టడీస్ (288)

మంచం, టూత్‌బ్రష్, దుప్పెన, మరచెంబు-ఇలాటివి) లిస్టు వేసుకు ప్రొడక్షన్ మేనేజరుకి చెప్పి మన్నాడు సెట్ లో ఉండేట్లు చూస్తాడు. ఈ లిస్టులో చూస్తే 'పడుకొన్న అబ్బాయికి ఒక కొంటె కిరణం వచ్చి పొడిచింది. అతను అటు ఇటు తిరిగి దుప్పటి మొహం మీదకి లాక్కొన్నాడు,' అనీ, ఇంకో సీనులో 'అతని మొహం నలిగిన కాయితంలా ఉంది' అని ఉంది. గ్రాఫిక్స్ అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో రమణ గారి భావం తప్పక తీసుకువాచ్చు. కానీ ఆ రోజుల్లో మా అసిస్టెంటు కాగితం ఉండలోంచి మొహం ఎలా తయారు చేద్దాం అనుకొన్నాడో ఇప్పటికీ అర్థం కాదు.

సినిమా ఖరీదు రెండున్నర లక్షలు. (అందులో యాభై వేలు స్టార్స్ కి ఇచ్చిన సెగరెట్లూ మొదలైన వాటికే అయిందిట. తరువాత నుంచి రమణగారు ఊరికే సిగరెట్లు ఇవ్వడం ఆపేశారు.)


జంధ్యాలగారు బంగారు పిచిక టూ ఎర్లీ, పెళ్ళికొడుకు టూ లేట్ అని ప్రశంసించారు.

—బాపు

ఈ సిరీస్ లోని మిగిలిన వ్యాసాలు
మా సినిమాలు:బాపు-రెండవ భాగం

Share this: Tweet 4 Like 24 Share 0

0


Add a comment...
Post to Facebook Posting as Bhamidipati Phani Babu (Not you?) Comment

Facebook social plugin

## ఇవి కూడా చదవండి:


మా సినిమాలు:బాపు-


మా సినిమాలు:బాపు-


మా సినిమాలు:బాపు-


మా సినిమాలు:బాపు-


మా సినిమాలు:బాపు-


బాపు-ఒక పరిచయం(లాంటిది)



### అతిథి

నవతరంగం సభ్యులు కాని వారు ప్రచురించిన వ్యాసాలు అతిథి వ్యాసాలుగా కనిపిస్తాయి అంతే కానీ అతిథి అంటూ ఒక వ్యక్తి ఎవరూ లేరు.
→ అతిథి

« బాపు ఇక ఒంటరివాడు..!! మా సినిమాలు:బాపు-రెండవ భాగం »

చిత్ర చరిత్ర (20)
ప్రముఖులు (241)
పరిచయం (108)
ముఖాముఖి (19)
వ్యాసాలు (97)
సినిమా సాహిత్యం (25)
సినీ ఉద్యమాలు (32)
పరిచయం (10)
సినిమాలు-దర్శకులు (13)
రన్నింగ్ కామెంట్రీ (390)
అభిప్రాయాలు (203)
పాప్‌కార్న్ (6)
లంకెలు (30)
వార్తలు-ప్రకటనలు (161)
వివిధ (71)
డాక్యుమెంటరీ సినిమా (13)
సంగీతం-సాహిత్యం (33)
ఆడియో/వీడియో (10)
వ్యాసాలు (23)
విశ్లేషణ (132)
ప్రపంచ సినిమా (79)
భారతీయ సినిమా (58)
వీడియో (18)
పూర్తినిడివి సినిమా (4)
లఘు చిత్రాలు (5)
సమీక్ష (489)
ప్రపంచ సినిమా (137)
అమెరికా (63)
ఇంగ్లండ్ (13)
ఇటలీ (5)
ఇతర ప్రపంచ బాషలు (18)
ఇరాన్ (3)
కొరియా (3)
చైనా (1)
జపాన్ (14)
జర్మనీ (5)
పోలాండ్ (2)
ఫ్రెంచ్ (7)
స్పెయిన్ (2)
హంగరీ (2)

DOWNLOAD PLAY NOW
Ads not by this site

## 8 Comments

**Falling Angel**
SEP 03, 2008 @ 11:28:36
REPLY

మొదటిపేరా చూసి కంగారు పడ్డాను, అదే పేరాలో ఆఖరి లైను చదివాక అర్థమైంది, ఇది ఖచ్చితంగా బాపూగారి సిగ్నేచరే…
మిగతాభాగాలకోసం ఎదురుచూస్తూ…



**శంకర్**
SEP 03, 2008 @ 16:11:17
REPLY

చాలా చాలా బావుంది… త్వరగా అన్ని భాగాలూ ప్రచురిస్తే చదివి తరిస్తాం….

**Srividya**
SEP 04, 2008 @ 06:29:58
REPLY

Very good Article. Waiting for next episodes… :)

**కె.మహేష్ కుమార్**
SEP 04, 2008 @ 11:30:42
REPLY

బాగుంది.

**sanjay.g**
SEP 04, 2008 @ 13:26:53
REPLY

well. ofter long time i saw one wonderful history. plese bring it pull off bapu's history. best wishes

sanjay.g

**Arvindrishi**
NOV 12, 2008 @ 13:40:26
REPLY

aadivaram daaka undadandee…idi awesome ….srivariki premalekha lo jandhyala annattu tama gurinchi tame jokulesukovatam maharshulaku maatramein saadhyam..!



**BPhaniBabu**
FEB 25, 2011 @ 15:31:11
REPLY

అబ్బ ! ఎంత మంచి సమాచారం ఇస్తున్నారండీ !!

**V Chowdary Jampala**
FEB 26, 2011 @ 05:19:39
REPLY

ఈ జ్ఞాపకాల్ని ముందు బాపుగారు మా తెలుగునాడి పత్రిక జన్మదినసంచిక (మే 2007)కు ప్రత్యేకంగా వ్రాశారు. తర్వాత అది నవ్య వారపత్రికలో కూడా వచ్చిందని గుర్తు.

## Leave a Reply

Enter your comment here…

భారతీయ సినిమా (354)
ఇతర భాషలు (7)
కన్నడ (6)
తమిళం (23)
తెలుగు (182)
బెంగాలీ (8)
మలయాళం (6)
హిందీ (118)
Events (5)
Lead (242)

## నవతరంగం-సిరీస్

- అడూర్ తో ముఖాముఖి
- జాతీయ చలనచిత్ర పురస్కారాలు
- డాక్యుమెంటరీ సినిమా
- తెలుగు సినిమా దశ, దిశ
- నవతరంగం-ఫిల్మ్ స్టడీస్
- పిల్లిని-రక్షించండి
- ప్రపంచ చిత్ర చరిత్ర
- మా సినిమాలు:బాపు
- మొదటి సినిమా
- సినిమాటోగ్రఫీ

## మీ మాట

- Telugu Cinema News on ఫోకస్-2008
- సుజాత on Lucia – స్వప్న జీవితం
- Srinivas on బూతు చిత్రాలు - మరో సమానాంతర సినిమా!
- Indian Minerva on Lucia – స్వప్న జీవితం
- సత్య on Lucia – స్వప్న జీవితం
- sivajikcvag@gmail.com on Ugetsu-సినిమా సమీక్ష
- umamaheswar on కథానాయికల కథ
- భగవంతం on Grave of the Fireflies
- నాగరాజ్ on ఏక్ డాక్టర్ కీ మౌత్
- సూర్య ప్రకాష్ జోశ్యుల on As it is in Heaven

## తాజా వార్తలు

- వియోగ వేదనల – Brief Encounter: సలపరింతల గాయము, సాంత్వనల లేపనమూ!
- Lucia – స్వప్న జీవితం
- బెర్గ్ మెన్ ' వైల్డ్ స్ట్రా బెర్రీస్
- The Cabinet of Dr Caligari – సమీక్ష
- జర్మన్ సినిమాలు-భావవ్యక్తీకరణ వాదం
- Midnight in Paris
- Werckmeister Harmonies – ఒక చింతన
- కెంజి మిజొగుచి – పరిచయం
- Beyond the Hills – విశ్వాసాలకి ఆవలివైపు
- Children of Heaven

## Top Posts & Pages

- వియోగ వేదనల - Brief Encounter: సలపరింతల గాయము, సాంత్వనల లేపనమూ!
- Lucia - స్వప్న జీవితం
- బూతు చిత్రాలు -మరో సమానాంతర సినిమా!
- Watch Movies Online
- సినిమాటోగ్రఫీ - 3
- 'మహేశ్ బాబు పూజారిని రక్షించుట' అనబడు స్కీన్ ప్లే విధానం-STC-2
- సినిమాటోగ్రఫీ – 4
- Midnight in Paris
- మనకు తెలియని మన ఘంటసాల
- Sansho Dayu

© నవతరంగం 2013
*Powered by WordPress • Themify WordPress Themes*

Download Now    Play Now
ilivid
Ads not by this site

అతిథి

భారతీయ సినిమా, విశ్లేషణ

ఇంటి గౌరవం, తెలుగు సినిమా, దర్శకులు, బంగారుపిచిక, బాపు, బాపు-రమణ, బుద్ధిమంతుడు, రమణ, సంపూర్ణ రామాయణం, సాక్షి, bapu, bapu ramana, films of bapu, ramana

8 comments



# మా సినిమాలు:బాపు-రెండవ భాగం

Like Share 4 people like this. Be the first of your friends.

బుద్ధిమంతుడు: మూడో సినిమా- పాము నోట్లోంచి బయటపడి నిచ్చెనెక్కాం. శ్రీ అక్కినేని నటించిన బుద్ధిమంతుడు (డబుల్ రోల్) చాలా గొప్ప కథ. పూజారికి దేవుడు కనిపించి, 'మానవా నీకెంత అహంకారమయ్యా, మానవాకారం మించిన అందం లేదనే కదా నాక్కూడా కళ్ళూ, ముక్కూ పెట్టావు. అయినా  అసలు నేనున్నానో లేదో. కేవలం నీ భ్రమేనేమో,' అంటాడు. పూజారి, 'మా తమ్ముడు అన్ని కులాల వాళ్ళతో కలిసి భోంచేస్తున్నాడయ్యా అప్రాచ్యుడు,' అని ఫిర్యాదు చేస్తే కృష్ణుడు, 'మరి గొల్లవాణ్ణి- నేను ఎంగిలి చేసిన ప్రసాదం తింటున్నావేం,' అంటాడు.

గుడి గోపురం పైన మహిమ జరగడం చూసి అన్న పూజారి దణ్ణం పెడుతూంటే నాస్తికుడు తమ్ముడు, 'దేవుడు లేడన్నయ్యా. అది నే చేసినదే,' అంటే అన్న, 'ఓరి అమాయకుడా! దేవుడెప్పుడూ మనిషి రూపంలోనే వచ్చి మనకి మంచి చేస్తాడు,' అంటాడు. ఈ సినిమాలో అక్కినేనిగారికి చాలా ఇష్టం. ఇదీ గోదారి దగ్గర పులిదిండి, ర్యాలి గ్రామాల్లో తీశాం.

రమణగారి స్క్రిప్టులో ఒక శాంపిల్. విలన్ శేషాద్రి (నాగభూషణం) చేసిన అన్యాయానికి కోపించి ఎక్కడో ఉన్న అక్కినేని 'శేషాద్రీ,' అని గర్జిస్తాడు. కట్. ఇంట్లో ఉన్న శేషాద్రి ఉలిక్కిపడతాడు. కట్. ఎదురుగా లో యాంగిల్లో అక్కినేని పులిలా నుంచుని ఉంటాడు.

ఇంకో సీన్. ఉత్తుత్తి స్కూల్లో మేష్టార్లకి జీతాలు ఇచ్చినట్టు రశీదుల మీద పాలేర్ల చేత సంతకాల బదులు వేలిముద్రలు వేయిస్తాడు అమ్యామ్యా అల్లు రామలింగయ్య.

సినిమాకి ఆరున్నర లక్షలయ్యింది.

రమణగారు సూర్యకాంతమ్మగారి ఇంటికెళ్ళి పారితోషకం ఇవ్వబోతే ఆవిడ, "ఇప్పుడిప్పుడే మీరు రంగంలోకి అడుగుపెట్టారు. నిలదొక్కుకుని వృద్ధిలోకి రండి. అప్పుడు తీసుకొంటా నా ఫీజు," అన్నారు. మద్రాసులో షూటింగు జరిగినప్పుడల్లా తమ ఇంటి నుంచి కారియరు తెప్పించుకునేవారు. అది మూడడుగుల ఎత్తుండేది. అందులో పులిహోర, చక్కెర పొంగలి, ఆవడలు, గుత్తొంకాయ కూర మొదలైన భక్షణాలు మాకు రోజూ విందే! షూటింగు ఆఖరి రోజు మొత్తం ప్రొడక్షను సిబ్బందికి రిస్టువాచీ మొదలు బేటరీ లైటు వరకూ ప్రతివారికీ ఏదో ఒక గిఫ్టు ఇచ్చేవారు.

తరువాత తీసినది బాలరాజు కథ చాలా బాగా ఆడింది. ఖర్చు రెండు లోపు. సూర్యకాంతమ్మ గారి వేషం పిల్లలకోడి. నా పిల్లల్ని నేనే తెచ్చుకుంటా ఎవర్నీ బుక్ చెయ్యొద్దని తను పెంచుకొని చదువులు చెప్పిస్తున్న (ఆవిడకి పిల్లల్లేరు) పిల్లలందర్నీ తీసుకొచ్చింది. ఒకే రకం బట్టలు తనే కుట్టించింది. పిల్లలకు ఏ ఇబ్బందీ లేకుండా శెలవరోజున షూటింగ్ ఏర్పాటు చేశారు రమణగారు. ఒక సీనులో ఓ పాప తప్పిపోతుంది. తల్లి (సూర్యకాంతమ్మ) హృదయవిదారకంగా ఏడ్చి పాప



Watch Online Movies

## నవతరంగం సీరీస్

- అడూర్ తో ముఖాముఖి
- జాతీయ చలనచిత్ర పురస్కారాలు
- డాక్యుమెంటరీ సినిమా
- తెలుగు సినిమా దశ, దిశ
- నవతరంగం-ఫిల్మ్ స్టడీస్
- పిల్లిని-రక్షించండి
- ప్రపంచ చిత్ర చరిత్ర
- మా సినిమాలు:బాపు
- మొదటి సినిమా
- సినిమాటోగ్రఫీ

## Recent Comments

**Telugu Cinema News**: Chala Manchi article rasaru...I think meru chala research ch...

**సుజాత**: చాలా బాగా రాశారు. సిని□□…

**Srinivas**: బూతు చిత్రాలు ఇంకా రావ...

**Indian Minerva**: పోయిన వారమే దొరికింది ...

**సత్య**: సినిమా చూడకముందు నెట్ ...

**sivajikcvag@gmail.com**: sir, i like ur attemt and you are educating with good hollyw...

**umamaheswar**: Request you all to read "Pakudu Rallu" telugu novel by Dr. R...

కనపడగానే 'చెప్పకుండా ఎక్కడికెళ్ళావే,' అని చావగొడుతుంది.

డాన్సరు గ్రూపులో హలం అనే అమ్మాయి శ్రద్ధ, చలాకీతనం నాట్యం సొగసు చూస్తే ముచ్చటేసింది. వీలైనప్పుడల్లా ఆమెకు వేషం ఇచ్చేవాళ్ళం. ముత్యాలముగ్గు లో ఆఫీసరు గారి భార్య. రావుగోపాలరావు గారు చిరాగ్గా, "ఆరి దగ్గర కెల్లావేం? ఆరెవరో తెలుసా సోమరాజు గారు," అంటే ఈమె, "సోమరాజో కామరాజో నాకేందెల్సు! నాల్రోజులోసోట డూటీ ఎయ్యవ్," అని విసుక్కుంటుంది.

సూర్యకాంతమ్మ గారు మేము సాటి టెక్నీషియన్లమని ఈ సినిమాకీ డబ్బు తీసుకోలేదు. ఆవిడ కారు తలుపుల అద్దాలకి సన్ ఫిల్టర్ ఫిల్ము వేయించుకోబోతుందని తెలిసి రమణ గారు ఓ నీలం అంబాసిడర్ కారు అద్దాలకి ఫిలుములతికించి ఆవిడకి పంపారు.



ఇంటి గౌరవం:తరువాత ఇంటి గౌరవం అనే సినిమా. ఒక నటుణ్ణి, 'కెమెరా చూడకుండా డైలాగు చెప్ప స్వామీ,' అన్నాను. అతను 'సరే' అన్నాడు. రష్ చూస్తే మొహం అటు తిప్పి ఉంది గానీ కంటిగుడ్లు మాత్రం కెమెరానే చూస్తున్నాయి. ఇహ సినిమా ఎలా ఆడిందో అర్థం చేసుకోవచ్చు.



సంపూర్ణ రామాయణం:ఆ తరువాత సంపూర్ణ రామాయణం. రచయితలు ఆరుద్రగారు కమ్యూనిస్టు, రమణగారు ఆస్సెగాడు. దర్శకుడు బాపు కార్టూనిస్టు, తీసేది పౌరాణికం అని నలుగురూమెచ్చుకొన్నారు.సినిమా మొత్తానికి 18 లక్షలు ఖర్చవుతే గుండెలు బాదుకున్నారు.

ఎన్టీయార్ లేని రాముడేవిట్రా అని మొదటి వారం అసలు జనం రాలేదు. చూడబోయే సాహసికుల్ని గదిలో గొళ్ళెం పెట్టేశారు. అయినా రాముడు నవ్వాడు. రెండో వారం అందుకొంది. అన్ని చోట్లా శతదినోత్సవాలే. ఎన్టీఆర్ గారు శోభన్ బాబు గారి థియేటర్ లో ప్రత్యేకం షో వేయించుకొని చూసి భుజం తట్టారు.

చూపు ఆనని పెద్దవారు సినిమా హాళ్ళలో తెరకి దగ్గరగా కుర్చీలు వేయించుకొని చూశారు. శ్రీ రామ పట్టాభిషేకం వచ్చేసరికి హాలంతా చెప్పలిప్పేసి లేచి నుంచుని చూశేవారు.

ఆ తరువాత ఏ హాలు ఓపెన్ చేసినా మా రామాయణం మొమ్మొదటరా వేయించుకొనేవారు.

మన వివాహ శుభలేఖల్లో జానక్యా: కమలామలాంజలి పుటే అని ఉండే శ్లోకం శ్రీ సీతారామ కళ్యాణం తలంబ్రాల ఘట్టంలో ఎర్రని దోసిట తెల్లని ముత్యాలు సీత తలంబ్రాలకై తీసింది. తీసిన ముత్యాలు దోసిలి రంగుతో ఇంపుగా కెంపులై తోచాయి. కెంపులనుకున్నవి, రామయ్య మైచాయ సోకగా నీలమ్ములైనాయి. ఇన్ని రంగులు చూసి ఇంతి తెల్లబోయింది. ఇనకులుడు చిరునవ్వు నవ్వాడు అని ఆరుద్ర ఇంపైన తెలుగులో రాశారు.

యస్.వి.రంగారావుగారితో పని చేసే అదృష్టం కలిగింది. ఓ మారు, 'సార్ మీ ముఖం మీద మేకప్ ఉందిగానీ ఒంటి మీద లేదండీ,' అన్నా. ఆయన, 'రంగారావుని మొహం చూస్తారు గానీ బాడీ చూడర్రా,' అన్నారు. అది ఆయనకే చెల్లింది. యుద్ధంలో రాముడు, 'అలసిపోయావు నేడు పోయి రేపు రమ్ము,' అనగానే రావణుడు ఇంటికెళ్ళి మనస్తాపం చెందే సౌలిలకీ... పద్యంతో మొదలై డైలాగులోకి కరిగిపోతుంది. మాధవపెద్ది సత్యంగారి పద్యానికీ తన వచనానికీ తేడా తెలీకుండా దగ్గరుండి రికార్డ్ చేయించుకున్నారు.

కాస్ట్యూమ్ పితామహుడు వాలిగారు ఈకలు, ప్లాస్టిక్ తాళ్ళు మొదలగు వాటితో ఖర్చు లేకుండా ఆశ్చర్యకరమైన దుస్తులు, నగలు తయారుచేసేవారు. రావణుని చెవులకు కోడిగుడ్డు డోల్లలతోటి ఆభరణాలు చేశారు. వేసుకోనన్నారు. వాలిగారు చేశారండీ అనేసరికి వెంటనే తగిలించుకొన్నారు. యస్.వి.ఆర్ గారి రాజు పేద సినిమాలో వాలిగారు గోనెపట్టను రంగులో ముంచి చొక్కా కుట్టారట. యస్.వి.ఆర్ గారు నేను వేసుకోను గుచ్చుకొంటుంది అన్నారట. వాలిగారు ఫర్వాలేదు వేసుకో, లోపల సిల్కు లైనింగ్ ఇచ్చా అన్నారట! వాలిగారి గొప్పతనం అది!


భగవంతం: అంతరిక్షపు వీధిలో ఎదు□...

నాగరాజ్: ఓ చక్కని సినిమా గురించ...

సూర్య ప్రకాష్ జోశ్యుల: చాలా కాలం క్రితం చూసిన...


## నవతరంగం రచయితలు


అతిథి

అరిపిరాల సత్యప్రసాద్

కొత్తపాళీ

గీతాచార్య వేదాల

చక్రధర్

జోశ్యుల సూర్యప్రకాశ్

హరికృష్ణ మామిడి

మేడేపల్లి శేషు

రాకేశ్వర రావు

రాజశేఖర్

రాజేంద్ర కుమార్ దేవరపల్లి D

ఆనంద్ వారాల

వెంకట్ ఉప్పలూరి

వెంకట్ శిద్దారెడ్డి

శంకర్ కేశనకుర్తి

సైఫ్ అలి గొరే సయ్యద్

సౌమ్య

మహేశ్ కుమార్ K

పూర్ణిమ తమ్మిరెడ్డి

Snigdha Nanduri

V Chowdary Jampala


## విషయసూచిక


చలన చిత్రోత్సవాలు (156)

అవార్డులు (45)

చూడదగ్గ చిత్రాలు (77)

డైరీ (19)

ఫిల్మ్ క్లబ్ (22)

ఫిల్మ్ మేకింగ్ (59)

ఎడిటింగ్ (10)

దర్శకత్వం (28)

సినిమాటోగ్రఫీ (24)

ఫిల్మ్ స్టడీస్ (288)

రావణ సభలో హనుమంతుడు తోక సింహాసనం కట్టి కింద నుంచి మీద కెగిరి కూచోవాలి. మామూలుగా- స్టంట్ మేన్ చేత పై నుంచి కిందకి దూకించి కెమెరాలో రివర్స్ తీస్తాం. డ్యూప్ వచ్చాడు. పదిహేనడుగులు దూకి కింద రెండు కాళ్లమీద నిలుచునే ఆనుకోగలవా అని అడిగాము. నవ్వుతూ తలూపాడు. స్టార్ట్ అన్నాం. అతను దూకి ముద్దలా పడి మూర్ఛపోయాడు. హడలిపోయి ఆస్పత్రికి తరలించాం. ప్రమాదం జరగలేదు. కానీ వాకబు చేస్తే- అతను స్టంట్ మేన్ కాదు. బెజవాడ నుంచి వేషం కోసం వచ్చాట్ట. ఇలాంటి స్టంట్ చెయ్యాలంటే స్పాట్ ఇన్సూరెన్స్ కి కొన్ని వేలు ఖర్చవుతుందని ప్రొడక్షన్ మేనేజరు పాపం అతన్ని రూ.250 కి కుదిర్చాడు. ప్రొడక్షన్ డ్రైవర్ ఇంకో మేధావి ఉండేవాడు. సెట్లోకి బత్తాయి పళ్ళు తీసుకు రమ్మంటే తక్కువ ఖర్చుతో నిమ్మకాయలు తెచ్చి పైగా, “లాంగ్ షాట్ లో ఏవేనా ఒకేలా కనబడతాయి,” అన్నాడు. ఇలా ఆదా చేసినందువల్లనే మొత్తం సినిమా 18 లక్షల్లో తీయగలిగాం.

ఫుల్ ఫ్లోర్ సెట్టు వేశాం. కరెంటు కట్టు అమల్లో వుంది. లైటింగు సగం వరకే అయింది. స్టార్ కాల్షీట్లు సరిపడా లేవు. స్టోరీ బోర్డు వేసుకొని షాట్స్ అన్నీ నంబర్లేసి ఉన్నాయి కనుక కెమెరా కె.యస్.ప్రసాద్ గారితో, “ఇటు షూటింగ్ మొదలుపెడతాను. అటు లైటింగు ఆపద్దని, ” పని మొదలెట్టా.ఆరోజే మన ప్రధాని ఇందిరమ్మ గారు బంగ్లా దేశం విముక్తికి సైన్యం పంపింది. ఒక స్టార్ ని షాట్ రెడీ సార్ అని పిలిస్తే- స్తా వస్తా అని ట్రాన్సిస్టర్ రేడియో చెవికి అతికించుకొన్నాడు. కామెంటరీ ఆయనకొక్కముక్క అర్థం కాని బెంగాలీ భాషలోనైనా సరే! ఈ లోగా ఇంకో తార – ’ఈ పాటికి మా అబ్బాయి లేచుంటాడు పలకరించి వస్తా లేకపోతే ఏడుస్తాడు,’ అంది. (ఆవిడ వెళ్ళి వస్తే గంటన్నర వృధా అయిపోతుంది) మహా టెన్షన్ లో ఉన్న రమణగారు, “అమ్మా మీరు వెళ్ళకపోతే మీ పిల్లాడు ఏడుస్తాడు. వెడితే మా పిల్లలు చాలా ఏళ్ళు ఏడుస్తారు,” అన్నారు.

రీ రికార్డింగ్ ప్రతి సన్నివేశానికీ తగిన మకుటంతో ఉన్న త్యాగరాజ స్వామి కీర్తనలు వీణలో పలికించాం. ఉదా: రాముడు వనవాసం వెడుతూ తల్లివద్ద సెలవు తీసుకొంటుంటే, ’నన్ను విడిచి కదలకురా రామయ్య రామ,’ విభీషణ శరణాగతి సీన్ వెనక, ’సరససామదానభేద దండ చతుర,’ ఇలాగ.

కె.వి.మహదేవన్ గారి సహాయకుడు పుహళేంది గారు హనుమ లంక కెడుతూ రాములవారి ముద్రిక తీసుకెళ్ళే సీను చూసి, “ఒకడు రాజ్యం లాక్కొన్నాడు. ఒకడూ చెప్పులు లాక్కొన్నాడు. మరొకడు భార్యని ఎత్తుకెళ్ళాడు.బుల్లి ఉంగరం మిగిలితే అది కూడా పోతోంది- పాపం రామయ్య,” అన్నారు.

రామ కథ ఎంత గొప్పదంటే రాముడికి కళ్యాణ స్నానం చేయించే సీనులో ముగ్గురు తల్లులూ రాముని శిరసున తైలం ఉంచడానికి ఒకరికొకరు పోటీపడ్డారు. కౌసల్య, కైక, సుమిత్రల్లా కాదు- హేమలత, జమున, శ్రీ రంజనిల్లాగ!

అల్లు రామలింగయ్య గారికి మేవంటే తగని వాత్సల్యం. ఆయన లేనిదే సినిమా తీసేవాళ్లం కాదు. “మరి నాకు రామాయణంలో వేషం ఇవ్వలేదేం?” అని నిలదీశారు. ఒక మంచి వేషమే అనుకొన్నాం గానీ పొట్టిగా ఉంటారని మానుకొన్నాం. “ఏమిటా వేషం? ఎవరిది?” అన్నారు కుతూహలంగా. “శ్రీ రాముడు,” అన్నాం.

రవికాంత్ నగాయిచ్ గారు కెమెరాలో తీసిన మాయాజాలం అనితర సాధ్యం. గంగ ఆకాశం నుంచి శివుని తల మీద పడే దృశ్యం బోర్డు మీద రాసే చాక్ పొడిని పై నుంచి బస్తాలో పోయించి స్లో మోషన్ లో తీశారు. నిజమైన జలపాతం లాగే ఉంది!

అప్పడే నెలకొల్పిన సౌత్ ఇండియన్ ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ (SIFDA) బెస్ట్ డైరెక్టర్ అవార్డు ఇచ్చారు.


.....ఇంకా వుంది.

ఈ సిరీస్ లోని మిగిలిన వ్యాసాలు
మా సినిమాలు:బాపు-మొదటి భాగంమా సినిమాలు:బాపు-మూడవ భాగం

**Share this:** Tweet 5 Like 4 Share 0

0

చిత్ర చరిత్ర (20)
ప్రముఖులు (241)
పరిచయం (108)
ముఖాముఖి (19)
వ్యాసాలు (97)
సినిమా సాహిత్యం (25)
సినీ ఉద్యమాలు (32)
పరిచయం (10)
సినిమాలు-దర్శకులు (13)
రన్నింగ్ కామెంట్రీ (390)
అభిప్రాయాలు (203)
పాపకార్న్ (6)
లంకెలు (30)
వార్తలు-ప్రకటనలు (161)
వివిధ (71)
డాక్యుమెంటరీ సినిమా (13)
సంగీతం-సాహిత్యం (33)
ఆడియో/వీడియో (10)
వ్యాసాలు (23)
విశ్లేషణ (132)
ప్రపంచ సినిమా (79)
భారతీయ సినిమా (58)
వీడియో (18)
పూర్తినిడివి సినిమా (4)
లఘు చిత్రాలు (5)
సమీక్ష (489)
ప్రపంచ సినిమా (137)
అమెరికా (63)
ఇంగ్లండ్ (13)
ఇటలీ (5)
ఇతర ప్రపంచ బాషలు (18)
ఇరాన్ (3)
కొరియా (3)
చైనా (1)
జపాన్ (14)
జర్మనీ (5)
పోలాండ్ (2)
ఫ్రెంచ్ (7)
స్పెయిన్ (2)
హంగరీ (2)



Add a comment...

Post to Facebook — Posting as Bhamidipati Phani Babu (Not you?) Comment

Facebook social plugin

## ఇవి కూడా చదవండి:


మా సినిమాలు:బాపు-


మా సినిమాలు:బాపు-


మా సినిమాలు:బాపు-


మా సినిమాలు:బాపు-


మా సినిమాలు:బాపు-



బాపు-ఒక పరిచయం(లాంటిది)



### అతిధి

నవతరంగం సభ్యులు కాని వారు ప్రచురించిన వ్యాసాలు అతిధి వ్యాసాలుగా కనిపిస్తాయి అంతే కానీ అతిధి అంటూ ఒక వ్యక్తి ఎవరూ లేరు.

→ అతిధి

« మా సినిమాలు:బాపు-మొదటి భాగం

మా సినిమాలు:బాపు-మూడవ భాగం »

## 8 Comments



### రాజేంద్ర కుమార్ దేవరపల్లి

REPLY

SEP 14, 2008 @ 06:10:55

గతంలో కొన్నిసార్లు చదివినా మళ్ళీమళ్ళీ చదివిస్తూ,అలరిస్తూ ఉంటూంది ఈ వ్యాసపరంపర.నాకు లాగే మీరూ ఆనందాతిరేకంలో టైపు చేసినట్లున్నారు,అచ్చుతప్పులు కాస్త కంటే కొంచెం ఎక్కువే వచ్చాయి,సరిచేయగలరు



### శంకర్

REPLY

SEP 14, 2008 @ 12:33:52

బాపూ గారి చెణుకులు ఎప్పటిలాసే అలరించాయి. పూర్తి వ్యాసాల్ని వీలైనంత తొందరగా ప్రచురించమని మనవి...



### *Srinivas*

REPLY

SEP 16, 2008 @ 10:01:18

chala baagundandi.



### *Cine Valley*

REPLY

SEP 20, 2008 @ 09:20:17

భారతీయ సినిమా (354)
- ఇతర భాషలు (7)
- కన్నడ (6)
- తమిళం (23)
- తెలుగు (182)
- బెంగాలీ (8)
- మలయాళం (6)
- హిందీ (118)

Events (5)

Lead (242)

Nice article. I read it earlier on the official website of Bapu at http://www.bapubomma.com/ramanapress.htm

–Cine Valley

*Jayaram*
**SEP 22, 2008** @ 15:22:37
REPLY

Please publish Bapu's full stories as early as possible

శిద్దారెడ్డి వెంకట్
**SEP 22, 2008** @ 15:24:49
REPLY

త్వరలో అన్ని భాగాలూ ప్రచురిస్తాము. ఆలస్యానికి మన్నించాలి.

*TV Durga Rao*
**OCT 10, 2008** @ 17:19:50
REPLY

the way you wrote the matter here made me know how cultural is the movie directed .. please show even some history about Raja babu garu … thank you for this information

*Vasu*
**NOV 07, 2009** @ 05:57:57
REPLY

ఒక మంచి వేషమే అనుకొన్నాం గానీ పొట్టిగా ఉంటారని మానుకొన్నాం. "ఏమిటా వేషం? ఎవరిది?" అన్నారు కుతూహలంగా. "శ్రీ రాముడు

అదరగొట్టారు యాజ్ యూశ్వల్.

నాకు ఈ సినిమా అంటే ఇష్టం. చివరిలో చెప్పిన సీత కల్యాణం ఇంకా ఇష్టం. ప్రతీ శ్రీ రామ నవమి కి చూడాల్సిందే అది.

## Leave a Reply

Enter your comment here...


### నవతరంగం-సీరీస్

- అడూర్ తో ముఖాముఖి
- జాతీయ చలనచిత్ర పురస్కారాలు
- డాక్యుమెంటరీ సినిమా
- తెలుగు సినిమా దశ, దిశ
- నవతరంగం-ఫిల్మ్ స్టడీస్
- పిల్లిని-రక్షించండి
- ప్రపంచ చిత్ర చరిత్ర
- మా సినిమాలు:బాపు
- మొదటి సినిమా
- సినిమాటోగ్రఫీ

### మీ మాట

- Telugu Cinema News on ఫోకస్-2008
- సుజాత on Lucia – స్వప్న జీవితం
- Srinivas on బూతు చిత్రాలు - మరో సమానాంతర సినిమా!
- Indian Minerva on Lucia – స్వప్న జీవితం
- సత్య on Lucia – స్వప్న జీవితం
- sivajikcvag@gmail.com on Ugetsu-సినిమా సమీక్ష
- umamaheswar on కథానాయికల కథ
- భగవంతం on Grave of the

### తాజా వార్తలు

- వియోగ వేదనల – Brief Encounter: సలపరింతల గాయము, సాంత్వనల లేపనమూ!
- Lucia – స్వప్న జీవితం
- బెర్గ్ మెన్ ' వైల్డ్ స్ట్రా బెర్రీస్
- The Cabinet of Dr Caligari – సమీక్ష
- జర్మన్ సినిమాలు-భావవ్యక్తీకరణ వాదం
- Midnight in Paris
- Werckmeister Harmonies – ఒక చింతన
- కెంజి మిజొగుచి – పరిచయం

### Top Posts & Pages

- వియోగ వేదనల - Brief Encounter: సలపరింతల గాయము, సాంత్వనల లేపనమూ!
- Lucia - స్వప్న జీవితం
- బూతు చిత్రాలు -మరో సమానాంతర సినిమా!
- Watch Movies Online
- 'మహేశ్ బాబు పూజారిని రక్షించుట' అనబడు స్క్రీన్ ప్లే విధానం-STC-2
- సినిమాటోగ్రఫీ - 3
- Midnight in Paris

Fireflies

నాగరాజ్ on ఏక్ డాక్టర్ కీ మౌత్

సూర్య ప్రకాష్ జోశ్యుల on As it is in Heaven

Beyond the Hills – విశ్వాసాలకి ఆవలివైపు

Children of Heaven

మనకు తెలియని మన ఘంటసాల

సినిమాటోగ్రఫీ – 4

బెర్గ్ మెన్ ' వైల్డ్ స్ట్రా బెర్రీస్

© నవతరంగం 2013
*Powered by WordPress • Themify WordPress Themes*



అతిథి

భారతీయ సినిమా, విశ్లేషణ

andala ramudu, అందాలరాముడు, ఇంటి గౌరవం, తెలుగు సినిమా, దర్శకులు, బంగారుపిచిక, బాపు, బాపు-రమణ, బుద్ధిమంతుడు, ముత్యాల ముగ్గు, రమణ, సంపూర్ణ రామాయణం, సాక్షి, bapu, bapu ramana, films of bapu, mutyala muggu, ramana

5 comments



# మా సినిమాలు:బాపు-మూడవ భాగం

Like Share 3 people like this. Be the first of your friends.

సంపూర్ణ రామాయణం తరువాత అక్కినేని గారితో అందాలరాముడు తీశాము. గోదారి మీద ఒక సాదా లాంచీ, ఒక గొప్పవాడి లగ్జరీ లాంచీ కలిపి లాగే ఒక మోటారు బోటు. భద్రాచల ప్రయాణం-పంటు అనబడే ఒక పెద్ద చెక్క ప్లాట్‌ఫాం మీద, మా ఫ్రెండు సీతారాముడు ఆ లగ్జరీ లాంచి కట్టాడు.

డబ్బుని నమ్మిన ధనవంతుడికీ అప్యాయత, సంఘీభావం కలిగిన మధ్య తరగతి కటుంబాలకీ సంఘర్షణ. బస్సుల్లో ఎక్కినపుడు హొటల్లో మెక్కినప్పడు ఈ కులాలూ మతాలూ మడీ ఏవయ్యాయి! పుట్టిడు డబ్బు పట్టెడన్నం కొనలేదు అనే విషయాలు సరదాగా చెప్పే క్లాసిక్.

గిద్దెడు పాల కోసం డీలక్సు బోటు ఎక్కిన కుర్రాణ్ణి విలన్ నాగభూషణం గారు గోదాట్లోకి తోసేస్తాడు. అక్కినేని గారు గోదాట్లో దూకి రక్షిస్తారు. కుర్రాణ్ణి పట్టుకొని పంటు వద్దకు ఈదుకు రావాలి. పంటు పదిహేనడుగుల దూరంలో ఉందిగానీ వడి హెచ్చినందువల్ల ఇంకా దూరమైంది. అక్కినేని గారికి దమ్ము ఐపోయింది. లాంచీ ఇంజన్లు ఆపేసినా ఆయన నలభై అడుగులు పైగా ఈదాల్సి వచ్చింది. ఎలాగైతేనేం ఆయన దగ్గరకు వచ్చి పంటు పైకి ఎగబాకగానే సిబ్బంది పైకి లాగేశారు. ఈదడంలో దమ్ము అయిపోయినా కెమెరా ఆపేదాకా ఎక్కడా శ్రమ గానీ ఆయాసంగానీ కనబడనీయలేదు. అదీ ఆయన కార్యదీక్ష! తరవాత చెకప్ చేయించుకోగా స్వల్పంగా హార్టు ట్రబుల్ ఉందని గ్రహించారు.

చిన్న పిట్టకథ. చమటలు పట్టిన పెద్దాయన్ని డాక్టరు చెక్ చేసి, “కంగారు లేదు. మైల్డ్ హార్ట్ అటాక్,” అన్నారట. పెద్దాయన, “మైల్డ్ హార్టటాక్ ఏమిటయ్యా స్లయిట్లీ ప్రెగ్నెంట్ లాగ,” అన్నారట.

ఆ సమయంలో కరెంటు కోత వలన స్టూడియోలలో నెలకి పదిరోజులకే కరెంటు సరిపోయేది. హీరో ఉండే ఇళ్ళ కాలనీ ఇండోరు సెట్టు! అక్కినేనిగారు 20 రోజులు కాల్ షీట్లు ఇచ్చారు. అపుడు మద్రాసు శోభనాచల స్టూడియో వెనక ఖాళీస్థలంలో కళ భాస్కరరాజు గారు మధ్యతరగతి ఇళ్ళ పంచవటి కాలనీ ఔట్ డోర్ సెట్ అద్భుతంగా వేశారు. జనరేటర్ల సహాయంతో సన్‌లైట్ తో మ్యాచ్ అయ్యే ARC and BRUTE లైట్లు తెప్పించారు కెమెరా వి.ఆర్.స్వామిగారు. ఆ లొకేషన్ లో అన్ని సీన్లూ, అబ్బోసి చిన్నమ్మా…,ఎదగడానికెందుకురా తొందరా….అన్న ఆరుద్ర గారి రెండు పాటలు, అక్కినేని గారి విలువైన కాల్షీట్లు వృథా కాకుండా పూర్తి చేసేశాము.

ఇండోర్ సీన్లు ARC and BRUTE తో ఔట్‌డోర్ లో తీసేస్తున్నారట అనే సంచలనం కలిగి ప్రొడ్యూసర్లు షూటింగు చూడ్డానికి వచ్చారు.

గోదాి గట్టున పాపికొండల ఇవతల దేవీపట్నం వద్ద అన్ని వందలమందికీ కరెంటుతో సహా అన్ని సౌకర్యాలతోటీ గుడిసెల కాంప్ కట్టించారు రమణగారు. అక్కినేని గారు కూడా మాతోపాటి



## నవతరంగం సీరీస్

- అడూర్ తో ముఖాముఖి
- జాతీయ చలనచిత్ర పురస్కారాలు
- డాక్యుమెంటరీ సినిమా
- తెలుగు సినిమా దశ, దిశ
- నవతరంగం-ఫిల్మ్ స్టడీస్
- పిల్లిని-రక్షించండి
- ప్రపంచ చిత్ర చరిత్ర
- మా సినిమాలు:బాపు
- మొదటి సినిమా
- సినిమాటోగ్రఫీ

## Recent Comments

**Telugu Cinema News**: Chala Manchi article rasaru...I think meru chala research ch...

**సుజాత**: చాలా బాగా రాశారు. సిని□□…

**Srinivas**: బూతు చిత్రాలు ఇంకా రావ…

**Indian Minerva**: పోయిన వారమే దొరికింది …

**సత్య**: సినిమా చూడకముందు నెట్ …

**sivajikcvag@gmail.com**: sir, i like ur attemt and you are educating with good hollyw...

**umamaheswar**: Request you all to read "Pakudu Rallu" telugu novel by Dr. R...

కామన్ డైనింగ్ గుడిసెలో భోంచేసేవారు. సినిమాల నూతన్ ప్రసాద్ ని పరిచయం చేశాం. ఖర్చు పధ్నాలుగు లక్షలు.

ఫస్ట్ రిలీజ్ నిరాశ కలిగించినా రెండో రిలీజ్ నుంచి హౌస్‌ఫుల్స్ తో ఆడింది.

నాకు బడే గులాం ఆలీఖాన్, మహదీ హసన్ల పాటలు మహా ఇష్టం. సినిమాలో మధ్యతరగతి వాళ్ళుండే పంచవటి కాలనీలోకి హీరోయిన్ వస్తుంది. సమయం మధ్యాహ్నం. కాలనీ టాప్ యాంగిల్ లాంగ్ షాట్- దూరంగా రేడియో సంగీతం వినబడుతూ ఉంటుంది. ఏవిటో తెలుసా, పైన చెప్పిన ఇద్దరు గంధర్వుల పాటలు.

రమణ గారు స్క్రిప్ట్ ఇచ్చిన తరువాత చిన్నచిన్న బొమ్మలతో స్టోరీ బోర్డ్ షాట్ డివిజన్ తో చేసుకుని నంబర్లేసుకుని మొత్తం స్క్రిప్ట్ మరలా రాసుకుంటాను. ఈ హోమ్‌వర్క్ వల్ల (సెట్ లో అవసరం కొద్దీ చిన్న మార్పులు తప్పితే) చాలా సులువవుతాయి. అసిస్టెంటు డైరెక్టరుకి ఓ కాపీ ఇస్తా. ఒకప్పుడు స్టార్ కాంబినేషన్ జరక్కపోతే అవైలబుల్ స్టార్స్ తో సోలో వర్క్ జరుపుకోవచ్చు. హిందీ సినిమా ప్రేమ్ ప్రతిజ్ఞకి కాల్షీట్ ట్రబుల్ వచ్చి ఒకే సెట్ బొంబాయిలోనూ, ఊటీలో రెండు మార్లూ వేశారు. షాట్ నెంబర్లన్నీ ఉన్నాయి. కనుక ఇబ్బంది లేకుండా సీన్ పూర్తి చేశాం. షూటింగ్ తరువాత ఎడిటింగ్, సౌండ్ ఎఫెక్ట్స్, రీ రికార్డింగ్ చివర అన్నీ మిక్సింగ్ దాకా నేను స్వయంగా చూసుకొనే అలవాటు. అనేక ట్రాక్స్ లేని రోజుల్లో నా కలెక్షన్ లోని సౌండ్ ఎఫెక్ట్స్ ఆడియో కాసెట్ లోంచి డైరెక్ట్ గా మాగ్నెటిక్ ఫిల్మ్ లోకి మిక్స్ చేసకొనేవాడిని. మిక్సింగ్ అయిపోయిన తరువాత మొత్తం సౌండ్ ట్రాక్ ఆడియో కాసెట్లోకి ఎక్కించుకొనేవాడిని.

తదుపరి శ్రీరామాంజనేయ యుద్ధం. ప్రొడ్యూసరుగారి ఆజ్ఞలననుసరించి నాటక ఫక్కీలో, పద్యాలతో దోస్తీ హిందీ సినిమా పాతల వరసలతో సాగుతుంది.



1975 లో ముత్యాల ముగ్గు వేశాం.రద్దీగా ఉండే వీధుల్లోనూ అక్కడా షూటింగ్ చేస్తే జనమంతా ఆగి కెమెరాని చూస్తూ ఉంటారు. లైట్లు లేకుండా, కెమెరా కనబడకుండా మేకప్పులు లేని నటుల్ని ముందే రిహార్సు చేయించి జనంలోకి వదిలేస్తే తీసే సాహసికుడైన కెమెరామన్ కావాలి. కొన్ని కొకాకోలా యాడ్ ఫిల్మ్ చూశా. ఎవు తీశారా అని కనుక్కుంటే ఇషాన్ ఆర్య అని తెలిసింది. అందాల రాముడికి అతన్ని పిలిపిద్దామా అంటే- గొప్ప ఇమేజ్ ఉన్ సూపర్ స్టార్ అక్కినేని గారి వద్ద ఎక్స్పరిమెంట్స్ తగని రమణగారు మందలించారు.

ఆ మధ్యే గరంహవా అనే హిందీ సినిమా నేషనల్ అవార్డు పొందినది విడుదలైంది. దానికి కెమెరా ఇషాన్ ఆర్య. ముత్యాల ముగ్గు లో స్టార్లు లేరుకదా ఇషాన్ ని రప్పిద్దామా అని అడిగా.రమణగారు సరేనన్నారు.

ముత్యాలముగ్గు కెమెరామెన్ గా ఇషాన్ ఆర్యకు ఆలిండియా బెస్ట్ ఫోటోగ్రాఫర్ గా నేషనల్ అవార్డు ఇచ్చారు. ఔట్ డోర్ లో అండులోనూ మేకప్పులు లేని నటుల మొహాలు మాడ్చేసే రిఫ్లెక్టర్స్ అస్సలు వాడేవాడు కాదు. అతని రిఫ్లెక్టర్ తెల్లటి సిల్కు గుడ్డ. మొదటి రోజు క్లోజ్ షాట్ పెట్టినప్పుడు ఇది చూసి రావుగోపాలరావు గారు, 'నవాబు గారు మెత్తటి సిలుకుగుడ్డే వాడతారా! మాకు ఆ తగరం మొహం మాడిస్తే గానీ ఆనదు మరి,' అన్నారు నవ్వుతూ.

తెలుగు చలనచిత్ర చరిత్రలో ముత్యాలముగ్గు సినిమా, రావుగోపాలరావు గారి పాత్ర, డైలాగులూ మైలురాళ్ళు. ఆ డైలాగులు షోలే సినిమా గబ్బర్ సింగ్ డైలాగు రికార్డులకి ధీటుగా అమ్మాయి. ముత్యాల ముగ్గు డైలాగులు ఎన్ని సినిమాలు అనుకరించాయో మీకు తెలుసు. ఒకాయన కనిపించి, “నిన్న భోయనాల దగ్గర మావాడు ఆవకాయ కలుపుకొని, 'నాన్నా చూడు కంచంలో మడ్డరు జరిగినట్టు లేదూ,' అన్నాడండోయ్,” అన్నాడు. గోపాలరావుగారితో, 'కామెడీ యాక్సను మాత్రం చెయ్యద్దండి. కాంట్రాక్టులు దుష్టమైనవి అయినా అది మీ వృత్తి. కామెడీ డైలాగుల్లో ఉంటుంది. మీరు మాత్రం చాలా సీరియస్ గా ఉండాలి,' అని జాగర్తపడ్డాం.

రావుగోపాలరావుగారి ఇల్లుగా సారథీ స్టూడియోలో ఒక సెట్టు ఎన్నుకున్నాం. రేపు షూటింగనగా ఇవాళ-వారు వీల్లేదన్నారు. ఆ దిగులుతో రాక్ కాజిల్ అనే హోటల్ (బండల మధ్య మలచిన బిల్డింగు) టెర్రస్ మీదకెళ్ళి బీరు ఆర్డరు చేశాం. ఆ పరిసరాలు చూసి, అరె ఇదే బ్రహ్మాండంగా ఉందే అనుకుని వెంటనే కిందకెళ్ళి ప్రొప్రైటరుతో మాట్లాడి మర్నాటినుంచి షూటింగు మొదలెట్టాం. అద్దె ఎంతంటే, మా హోటల్లో కొన్ని రూమ్స్ తీసుకోండి ఉండేందుకు- మీరు వాడుతున్న అగరొత్తు బ్రాండు పేకెట్లు కొన్నివ్వండి అన్నాడు. మర్డరు జరిగిన ఆకాశం, కలాపోసన దవిలాగు, మాడా సీను, సినారెగారి ఎంతటి రసికుడివో….పాట-మొత్తం కంట్రాక్టరు ఇల్లంతా అక్కడే!

భగవంతం: అంతరిక్షపు వీధిలో ఎదు…

నాగరాజ్: ఓ చక్కని సినిమా గురించ…

సూర్య ప్రకాష్ జోశ్యుల: చాలా కాలం క్రితం చూసిన…

## నవతరంగం రచయితలు

- అతిథి
- అరిపిరాల సత్యప్రసాద్
- కొత్తపాళీ
- గీతాచార్య వేదాల
- చక్రధర్
- జోశ్యుల సూర్యప్రకాశ్
- హరికృష్ణ మామిడి
- మేడేపల్లి శేషు
- రాకేశ్వర రావు
- రాజశేఖర్
- రాజేంద్ర కుమార్ దేవరపల్లి D
- ఆనంద్ వారాల
- వెంకట్ ఉప్పలూరి
- వెంకట్ శిద్దారెడ్డి
- శంకర్ కేశనకుర్తి
- సైఫ్ అలి గోరే సయ్యద్
- సౌమ్య
- మహేశ్ కుమార్ K
- పూర్ణిమ తమ్మిరెడ్డి
- Snigdha Nanduri
- V Chowdary Jampala

## విషయసూచిక

- చలన చిత్రోత్సవాలు (156)
  - అవార్డులు (45)
  - చూడదగ్గ చిత్రాలు (77)
  - డైరీ (19)
  - ఫిల్మ్ క్లబ్ (22)
- ఫిల్మ్ మేకింగ్ (59)
  - ఎడిటింగ్ (10)
  - దర్శకత్వం (28)
  - సినిమాటోగ్రఫీ (24)
- ఫిల్మ్ స్టడీస్ (288)

శోభనం నాడు భర్త భార్యని, 'ఇంతకుముందు నువ్వెవరినేనా ప్రేమించావా,' అని అడిగితే, ఆమె 'ప్రేమంటే నాకు తెలీదు. కన్నెపిల్ల మనసు అద్దంలాంటిది. చాలామంది కనిపిస్తుంటారు. పెళ్ళవగానే అది మొగుడిబొమ్మతో పటంగా మారిపోతుంది అని మా అమ్మమ్మ అనేది,' అంటుంది. నాకు చాలా ఇష్టమైన డైలాగు.

రమణగారు తమ సినిమాల్లో స్త్రీ పాత్రలెప్పుడూ గ్లోరిఫై చేస్తారు. అంటే విజయశాంతి బ్రాండు కాదు. దైనందిన జీవితశాంతి. అనుమానం వచ్చి మొగుడు పొమ్మంటే అమ్మాయి ఏడవదు. పుట్టింటికెళ్ళదు. పల్లెటూరొచ్చి ఆ పనీ ఈ పనీ చేసుకుంటూ ధైర్యంగా పిల్లలిద్దర్నీ పోషించుకుంటుంది.అటు భర్త జమీందారీ కుటుంబం దెబ్బతింటుంది. ఏడేళ్ తరువాత మావగారు వెతుక్కుంటూ వచ్చి,'అబ్బాయికి నచ్చ చెబుతాను నువ్వు తిరిగిరా. నీవు లేకుండా పెళ్ళను,' అంటాడు. అమ్మాయి, 'నేను రాను ఆయన్నే రమ్మనండి. సిఫార్సులతో కాపురాలు చక్కబడవు. మీరు వెళ్ళకపోతే ఇక్కడే ఉండండి. నాకు ముగ్గురు పిల్లలనుకుంటాను. మీ అబ్బాయి గురించి బాధపడుతున్నారు గానీ ఏడేళ్ళుగా నేను పడ్డ క్షోభని ఎప్పుడేనా ఆలోచించారా?' అంటుంది.

ఇది చెప్పేముందు మావగారికి భోజనం పెట్టి పెరట్లో పక్కవేసి వరండాలో స్తంభానికానుకుని నించుని అనలేక అనలేక, "ఆ..ఆ...ఆయన బావున్నారా," అంటుంది.

ఆవిడ నించోవడం-మెల్లిగా తనకి అన్యాయం చేసిన భర్త కుశలం అడగడం ఎక్కడిదో గుర్తుందా? లవకుశ అనే చిత్రరాజంలోది. రాముడు వదిలేసిన సీత వాల్మీకి ఆశ్రమంలో ఇద్దరు పిల్లల్నీ పెంచుకుంటోంది. రాముడు తలపెట్టిన యాగానికి మంత్రి వాల్మీకికి ఆహ్వానం తెస్తాడు.


సీత (అంజలీదేవి) ని చసి తెల్లబోతాడు. ఆవిడ ఇలాగే నించుని అనలేక అనలేక, "ఆ...ఆయన బావున్నారా," అని అడుగుతుంది. ఆ షాట్ సి.పుల్లయ్య గారికి నా హొమేజ్.

—ఇంకావుంది

ఈ సీరీస్ లోని మిగిలిన వ్యాసాలు
మా సినిమాలు:బాపు-రెండవ భాగంమా సినిమాలు:బాపు-నాలుగో భాగం

**Share this:** Tweet 5 Like 3 Share 0

0



Add a comment...

Post to Facebook Posting as Bhamidipati Phani Babu (Not you?) Comment

Facebook social plugin

## ఇవి కూడా చదవండి:


మా సినిమాలు:బాపు-


మా సినిమాలు:బాపు-


మా సినిమాలు:బాపు-


మా సినిమాలు:బాపు-


మా సినిమాలు:బాపు-


బాపు-ఒక పరిచయం(లాంటిది)

చిత్ర చరిత్ర (20)
ప్రముఖులు (241)
పరిచయం (108)
ముఖాముఖి (19)
వ్యాసాలు (97)
సినిమా సాహిత్యం (25)
సినీ ఉద్యమాలు (32)
పరిచయం (10)
సినిమాలు-దర్శకులు (13)
రన్నింగ్ కామెంట్రీ (390)
అభిప్రాయాలు (203)
పాపకార్న్ (6)
లంకెలు (30)
వార్తలు-ప్రకటనలు (161)
వివిధ (71)
డాక్యుమెంటరీ సినిమా (13)
సంగీతం-సాహిత్యం (33)
ఆడియో/వీడియో (10)
వ్యాసాలు (23)
విశ్లేషణ (132)
ప్రపంచ సినిమా (79)
భారతీయ సినిమా (58)
వీడియో (18)
పూర్తినిడివి సినిమా (4)
లఘు చిత్రాలు (5)
సమీక్ష (489)
ప్రపంచ సినిమా (137)
అమెరికా (63)
ఇంగ్లండ్ (13)
ఇటలీ (5)
ఇతర ప్రపంచ బాషలు (18)
ఇరాన్ (3)
కొరియా (3)
చైనా (1)
జపాన్ (14)
జర్మనీ (5)
పోలాండ్ (2)
ఫ్రెంచ్ (7)
స్పెయిన్ (2)
హంగరీ (2)



## అతిథి

నవతరంగం సభ్యులు కాని వారు ప్రచురించిన వ్యాసాలు అతిథి వ్యాసాలుగా కనిపిస్తాయి అంతే కానీ అతిథి అంటూ ఒక వ్యక్తి ఎవరూ లేరు.
→ అతిథి

« మా సినిమాలు:బాపు-రెండవ భాగం

మా సినిమాలు:బాపు-నాలుగో భాగం »

DOWNLOAD

PLAY NOW

Ads not by this site

## 5 Comments

*Srinivas* REPLY
**SEP 26, 2008** @ 06:43:23

invaluable posts!!. Thank u.

కె.మహేష్ కుమార్ REPLY
**SEP 26, 2008** @ 11:24:02

ఈ వ్యాసాలు చదువుతుంటే మనసులో చాలా ఆనందంగా అనిపిస్తోంది. చెప్పే సంగతులూ, చెప్పినశైలీ లేక మొత్తం అనుభవమే అంత ఆనందమయమూ అర్థంకానంత బాగుంది. ఈ వ్యాసావళి అందించినందుకు కృతజ్ఞతలు.



శంకర్ REPLY
**SEP 26, 2008** @ 20:08:30

ఒకదాన్ని మించి ఒకటి అద్భుతంగా ఉన్నాయి. మళ్ళీ మళ్ళీ చదివుతున్నాయి. త్వరగా మిగతా భాగాలు కూడా ప్రచురించండి ప్లీజ్….

*essemCHELLURU* REPLY
**SEP 27, 2008** @ 05:56:34

chaala chaalaa baagundi …

సుజాత!(మనసులో మాట) REPLY
**OCT 19, 2008** @ 12:04:26

బాపు సినిమాలు చూస్తుంటే చెప్పలేని మనశ్శాంతి కలుగుతుంది. "అవును, మా ఇంట్లో ఇలాగే జరుగుతుంది.." అనిపిస్తుంది ఆ ఆత్మీయమైన వాతావరణం చూస్తుంటే!
"కన్నె పిల్ల మనసు అద్దం లాంటిది.." డైలాగ్ ఎన్ని జన్మలైనా మర్చిపోలేనిది.

అలాగే "సిఫార్సులతో కాపురాలు చక్కబడవు " డైలాగ్ కూడా! ఈ డైలాగ్ ఆ తర్వాత ఎన్ని చోట్ల చదివానో, విన్నానో లెక్క లేదు.

నాకు అత్యంత ఇష్టమైన సినిమాల్లో ముత్యాల ముగ్గు ఒకటి. ఆ డివీడీ ని అపురూపంగా అప్పుడప్పుడు వేసుకుని చూసి తరిస్తుంటాను.

చిన్నప్పుడు ఆ సినిమా ని ఆంజనేయ స్వామి కోసం చూసే వాళ్ళం. పెద్దయ్యాక హీరోయిన్ ఆత్మ విశ్వాసం చూడ్డం కోసం మళ్ళీ మళ్ళీ చూస్తాను. శ్రీధర్ కూడా ఈ సినిమా లో చాలా లవ్ లీ గా ఉంటాడు.

భారతీయ సినిమా (354)
ఇతర భాషలు (7)
కన్నడ (6)
తమిళం (23)
తెలుగు (182)
బెంగాలీ (8)
మలయాళం (6)
హిందీ (118)
Events (5)
Lead (242)

జమీదారు గారి బంగళాలో సీన్లు కవి స్వర్గీయ శ్రీ శేషేంద్ర శర్మ గారి శ్రీమతి రాణి ఇందిరా దేవి గారి అనుమతి తో వారి భవంతి లోనే తీశారని ఈ మధ్య రమణ గారు స్వాతిలో రాస్తున్న ధారావాహికలో చదివాను.

ఈ వ్యాసావళి అద్భుతంగా ఉన్నా, బాపు సినిమాలకు మీనియేచర్ విశ్లేషణలా ఉన్నాయి. ఒక్కోసినిమాకి ఒక్కో రెండేసి భాగాల వ్యాసం రాయొచ్చు గా , చదూకుంటాము తనివిదీరా!

## Leave a Reply

Enter your comment here...

### నవతరంగం-సీరీస్

- అదూర్ తో ముఖాముఖి
- జాతీయ చలనచిత్ర పురస్కారాలు
- డాక్యుమెంటరీ సినిమా
- తెలుగు సినిమా దశ, దిశ
- నవతరంగం-ఫిల్మ్ స్టడీస్
- పిల్లిని-రక్షించండి
- ప్రపంచ చిత్ర చరిత్ర
- మా సినిమాలు:బాపు
- మొదటి సినిమా
- సినిమాటోగ్రఫీ

### మీ మాట

- Telugu Cinema News on ఫోకస్-2008
- సుజాత on Lucia – స్వప్న జీవితం
- Srinivas on బూతు చిత్రాలు -మరో సమానాంతర సినిమా!
- Indian Minerva on Lucia – స్వప్న జీవితం
- సత్య on Lucia – స్వప్న జీవితం
- sivajikcvag@gmail.com on Ugetsu-సినిమా సమీక్ష
- umamaheswar on కథానాయికల కథ
- భగవంతం on Grave of the Fireflies
- నాగరాజ్ on ఏక్ డాక్టర్ కీ మౌత్
- సూర్య ప్రకాష్ జోశ్యుల on As it is in Heaven

### తాజా వార్తలు

- వియోగ వేదనల – Brief Encounter: సలపరింతల గాయము, సాంత్వనల లేపనమూ!
- Lucia – స్వప్న జీవితం
- బెర్గ్ మెన్ ’ వైల్డ్ స్ట్రా బెర్రీస్
- The Cabinet of Dr Caligari – సమీక్ష
- జర్మన్ సినిమాలు-భావవ్యక్తీకరణ వాదం
- Midnight in Paris
- Werckmeister Harmonies – ఒక చింతన
- కెంజి మిజోగుచి – పరిచయం
- Beyond the Hills – విశ్వాసాలకి ఆవలివైపు
- Children of Heaven

### Top Posts & Pages

- వియోగ వేదనల - Brief Encounter: సలపరింతల గాయము, సాంత్వనల లేపనమూ!
- Lucia - స్వప్న జీవితం
- బూతు చిత్రాలు -మరో సమానాంతర సినిమా!
- Watch Movies Online
- 'మహేశ్ బాబు పూజారిని రక్షించుట' అనబడు స్క్రీన్ ప్లే విధానం-STC-2
- సినిమాటోగ్రఫీ - 3
- మనకు తెలియని మన ఘంటసాల
- Midnight in Paris
- సినిమాటోగ్రఫీ – 4
- చలనచిత్రాలలో ఛాయాగ్రహణం

© నవతరంగం 2013
*Powered by WordPress • Themify WordPress Themes*

Ads not by this site



అతిథి

భారతీయ సినిమా, విశ్లేషణ

andala ramudu, అందాలరాముడు, ఇంటి గౌరవం, చక్రపాణి, తెలుగు సినిమా, దర్శకులు, బంగారుపిచిక, బాపు, బాపు-రమణ, బుద్ధిమంతుడు, భక్త కన్నప్ప, ముత్యాల ముగ్గు, రమణ, సంపూర్ణ రామాయణం, సాక్షి, సీతా కళ్యాణం, స్నేహం, bapu, bapu ramana, films of bapu, mutyala muggu, ramana

7 comments



# మా సినిమాలు:బాపు-నాలుగో భాగం

Like Share 3 people like this. Be the first of your friends.

ముత్యాలముగ్గు షూటింగు చివరిరోజుల్లో అల్లు రామలింగయ్య గారి కొడుకు accident లో మరణించాడు. వద్దంటున్నా ఆయన షూటింగుకి వచ్చేశారు. "బాధ మరచిపోవాలంటే – పని చేయడం ఒకటే మార్గం" అన్నారు. సినిమా చివర కోతిగా ఆయన నటన పోలినది చాలా చాలా అరుదు.

సినిమాలో కోతి సప్లయి చేసిన వాడితో థామస్ అనే కుర్రాడు అసిస్టెంటుగా వచ్చాడు. కోతికి వేషం లేనపుడు అతను కెమెరా అసిస్టెంట్ల వెనక తిరిగి నానా ప్రశ్నలూ వేసేవాడు. సినిమా అవగానే ఇషానార్యతో బొంబాయి వెళ్ళిపోయాడు. మూడేళ్ళలో ఇండిపెండెంట్ కెమెరామాన్ అయిపోయాడు.

ఇషానార్య గొప్ప మనిషి కూడా. సేనెరిగిన చాలా పెద్ద కెమెరామాన్లు Exposure పెడుతున్నపుడూ అప్పుడూ అసిస్టెంట్లని దగ్గరకు రానిచ్చేవారు కాదు. ఇషాన్ అలా కాదు. ప్రతీ అసిస్టెంటునీ తలో రకం పని స్వయంగా చేయమని పురమాయించేవాడు. తప్పులు దిద్దేవాడు. ఒప్పులు పొగిడేవాడు. Cinematographer's Manual పుస్తకం చూపిస్తూ Exposures దగ్గరనించి అన్నీ వాళ్ళకి నేర్పేవాడు. కెమెరామాన్ పని actual shooting సగమే! మిగతా సగం డెవలపింగ్ లాబొరేటరీలో – అనేవాడు.

యన్.టి.రామారావు గారు ముత్యాలముగ్గుని ఎంతమెచ్చుకున్నారో! 'అర్ధరాత్రి ముహూర్తాలూ-కునుకుతూ కొబ్బరి చిప్పల్లో సిగరెట్ దులుపుతూ టీలు తాగుతూ పెళ్ళికొచ్చిన కుర్రాళ్ళ పేకాటలూ....విరిగిన ఇటుక గోడల మధ్య పెరట్లో తెల్లటి పక్కమీద శోభనం – చూస్తే మా పాత రోజులు గుర్తుకొస్తున్నాయ్' అన్నారు.

బాలనాగమ్మలో బాలవర్ధిరాజులా చిన్న పైటు పెడితే రెండొందల రోజులాడుతుంది అని కూడా అన్నారు.

పైటు లేకుండా ముత్యాల ముగ్గు రోజు తక్కువ ఏడాదిపాటు ఆడింది.

Best regional film గా National award ఇచ్చారు. నేను ఢిల్లీ వెళ్లినపుడు award commitee జూరీ సభ్యుడొకరు 'Your own people are your enemies. When we decided to award your picture as the best picture, the telugu member vehemently argued against our decision saying – "the AP Govt has already given it an award – so another from the centre will be redundant"

ముత్యాలముగ్గు స్క్రిప్టు, రమణగారు ఒక పక్క finance arrange చేస్తూ ఒక పక్క ప్రొడక్షన్



## నవతరంగం సీరీస్

అడూర్ తో ముఖాముఖి
జాతీయ చలనచిత్ర పురస్కారాలు
డాక్యుమెంటరీ సినిమా
తెలుగు సినిమా దశ, దిశ
నవతరంగం-ఫిల్మ్ స్టడీస్
పిల్లిని-రక్షించండి
ప్రపంచ చిత్ర చరిత్ర
మా సినిమాలు:బాపు
మొదటి సినిమా
సినిమాటోగ్రఫీ

## Recent Comments

**Telugu Cinema News**: Chala Manchi article rasaru...I think meru chala research ch...

**సుజాత**: చాలా బాగా రాశారు. సిని□□...

**Srinivas**: బూతు చిత్రాలు ఇంకా రావ...

**Indian Minerva**: పోయిన వారమే దొరికింది ...

**సత్య**: సినిమా చూడకముందు సెట్ ...

**sivajikcvag@gmail.com**: sir, i like ur attemt and you are educating with good hollyw...

**umamaheswar**: Request you all to read "Pakudu Rallu" telugu novel by Dr. R...

చూసుకుంటూ మధ్యలో తీరిక దొరికినపుడు రాశారు! Cost of production పన్నెండున్నర లక్షలు. పావలా ఆరణాలు టికట్లున్న రోజుల్లో మొదటి రిలీజు ఇరవై నాలుగోవారానికి రెండు కోట్లు వసూలు చేసింది.



1976 లో మహనీయుడు చక్రపాణి గారికి అసిస్టెంట్గా చరిత్రాత్మకమైన విజయా సంస్థలో పనిచేసేఅదృష్టం కలిగింది. సినిమా "రాజేశ్వరి విలాస్ కాఫీ క్లబ్". సంభాషణలు పాలగుమ్మి పద్మరాజుగారు. లంచ్ అవర్ లో భోజనాలవగానే వారి కాలం నాటి కబుర్లు చెప్పేవారు. సంగీతం పెండ్యాల గారు. "ఆకాశపందిట్లో" పాట Fx కనుక మార్కస్ బార్లె గారు తీశారు.

చక్రపాణి గారి legendary common sense కి ఉదాహరణలు.

ఒ రోజు షూటింగులో నా సహదర్శకుడు(దరిమిలా నిర్మాత) మురారి నా చెవిలో ఏదో చెబుతుంటే చక్రపాణిగారు -ఏవిటని అడిగారు. సీన్లో హీరో కృష్ణగారి వెనక మెడమెట్లున్నాయి. వాటికున్న బానిస్టర్ల మధ్య చిన్నచిన్న గంటల్లో – రెండు మూడు లేవని మురారి అంటున్నాడు అన్నా. చక్రపాణిగారు "సర్లే! అయి జూత్తే నీ హీరోని చూసినట్టే" అన్నారు. అంటే నీ కథనంలో బిగువు లేకపోతే అలాటి అనవసర విషయాలపై దృష్టిపోతుందని.

"మునుపు సింగిల్ ప్రొజెక్టర్లుండేవి. రీలు మార్చినప్పుడల్లా లైట్లేసేవారు. జనం ఒంటేలుకి కాఫీ సిగరెట్లకీ వెళ్లేవారు. డబల్ ప్రొజెక్టర్లొచ్చి తరవాత ఎలా? పాటలు పెట్టారు, పాటరాగానే లేచి ఒంటేలుకీ సిగరెట్లకీ వెళ్లేందుకు వీలుగా" అనేవారు.

"నాగేశ్వర్రావూ జమునా వుంటే చివరకి వాళ్లేలాగా పెళ్లి చేసుకుంటారని జనానికి తెలుసు. అందుకని – ఈడు ప్రేమగా చూడ్డం – అది సిగ్గుపడి రెప్పలాడించడం ఇయన్నీ వద్దు ఓ పాట పెట్టెయ్. హాయిగా జనం బైటకెళ్లొస్తారు. త్వరగా కథకొచ్చెయ్ ఎంత మాత్రమూ విసిగించవద్దు అనేవారు.

"ఓ పాత్ర గయ్యాళి అంటే సూర్యకాంతమ్మని పెట్టెయ్. మళ్లీ పాత్ర స్వభావం అదీ ఎస్టాబ్లిష్ చెయ్యడం ఫుటేజీ వేస్టు!"

ఒక రోజు ఒక స్టారు "బాపుగారూ – స్క్రిప్టోమాటిలా ఇవ్వండీ" అన్నాడు. చక్రపాణిగారు విని ఇవ్వకు బాపూ – ఆడు చదివాడంటే పాత్రలో దూరి కళ్మలం చేసేస్తాడు. ఇదిగో నువ్వు ఏ షాటు కా షాటు బాపు ఏం చెప్పమంటాడో అజ్జెప్ప చాలు" అన్నారు. వారికి తన సినిమా ఎంత శ్రద్ధంటే ఓ మారు "బాపూ షాటు తీశెయ్. బాత్ రూంకి వెళ్లొస్తా" అని వెళ్లొచ్చారు.

"షాట్ తీసేశావా?"

"తీశాసార్"

"ఏం నేనొచ్చేదాకా ఆగలేవా"



తరువాత భక్త కన్నప్ప. సత్యంగారు సంగీతం. మధ్యమావతి అనే అందమైన రాగాన్ని థీమ్ గా తీసుకుని రీరికార్డింగ్ అద్భుతంగా చేశారు – సీనూ మూడ్ లకి తగినట్లుగా అదే రాగం రకరకాల వాయిద్యాలు మారుస్తూ చేశారు. రీరికార్డింగ్ కి ప్రసాద్ స్టూడియో రామనాథన్ గారికి నేషనల్ అవార్డు ఇచ్చారు.

వాణిశ్రీ గారితో పని చెయ్యడం ప్రథమం. మొదటి రోజు షూటింగు మధ్యమావతిలో – "ఆకాశం దించాలా" అన్న పాట – దించాలా అనగానే చిన్న మ్యూజిక్ బిట్ లో నడుం చమక్ మని వంచింది. ముగ్ధుణ్ణయిపోయా.

ఊటీలో ఒక హిందీ సినిమా ఔట్ డోర్ షూటింగ్ చేస్తున్నా. లోకేషన్ చూడ్డానికి తమిళ సినిమాని గొప్ప మలుపు తిప్పిన దిగ్దర్శకుడు శ్రీధర్ గారు అటెడుతూ – కనుక్కుని – నా దగ్గరకొచ్చి 'మీ భక్త కన్నప్ప చూశానండీ – చాలా బావుందండి' అని మెచ్చుకున్నారు. ఆ రోజంతా నేలకి రెండంగుళాల ఎత్తులో నడిచా.

తరువాత సీతా కళ్యాణం. సంగీత రూపకంలా తీశాము. ఆంధ్ర ప్రేక్షకులు వద్దన్నారు గానీ


భగవంతం: అంతరిక్షపు వీధిలో ఎదు□…

నాగరాజ్: ఓ చక్కని సినిమా గురించ…

సూర్య ప్రకాష్ జోశ్యుల: చాలా కాలం క్రితం చూసిన…


## నవతరంగం రచయితలు


- అతిథి
- అరిపిరాల సత్యప్రసాద్
- కొత్తపాళీ
- గీతాచార్య వేదాల
- చక్రధర్
- జోశ్యుల సూర్యప్రకాశ్
- హరికృష్ణ మామిడి
- మేడేపల్లి శేషు
- రాకేశ్వర రావు
- రాజశేఖర్
- రాజేంద్ర కుమార్ దేవరపల్లి D
- ఆనంద్ వారాల
- వెంకట్ ఉప్పలూరి
- వెంకట్ శిద్దారెడ్డి
- శంకర్ కేశనకుర్తి
- సైఫ్ అలి గొరే సయ్యద్
- సౌమ్య
- మహేశ్ కుమార్ K
- పూర్ణిమ తమ్మిరెడ్డి
- Snigdha Nanduri
- V Chowdary Jampala


## విషయసూచిక


- చలన చిత్రోత్సవాలు (156)
  - అవార్డులు (45)
  - చూడదగ్గ చిత్రాలు (77)
  - డైరీ (19)
  - ఫిల్మ్ క్లబ్ (22)
- ఫిల్మ్ మేకింగ్ (59)
  - ఎడిటింగ్ (10)
  - దర్శకత్వం (28)
  - సినిమాటోగ్రఫీ (24)
- ఫిల్మ్ స్టడీస్ (288)



లండన్ మరియు చికాగో చలనచిత్రోత్సవాల్లో చూపించారు. రాముడి కండువాపట్టుకుని ప్రధమంగా విదేశాలకి నేనూ వెళ్లాను. మన పౌరాణిక ఆహార్యం, ఆభరణాలూ నటీనటుల అందం ఫోటోల్లో చూసి ఒక ఆటకి టికెట్లన్నీ అమ్ముడయిపోయాయి. ఒక ఇండియన్ ఎంట్రీ టైముకి రాకపోతే ఆ ఖాళీలో పబ్లిక్ డిమాండ్ మీద రెండోమారు సీతాకళ్యాణమే వేశారు. విదేశాల్లో చూపించతగ్గ ట్రిక్ వర్క్ స్టాండర్డ్ లేకపోయినా చాలామందిని ఆలరించింది. థియేటర్ వద్ద నించున్న నా వద్దకు ఒకావిడ వచ్చి ఇంగ్లాండ్ మ్యాప్ చూపుతూ వేలు పై భాగంలో వుంచి-"I came all the way from here to see your film" అంది.

రవికాంత్ నగాయిచ్ గారు కెమెరాలో చేసిన మాయాజాలం అనితరసాధ్యం. గంగ ఆకాశం నించి శివుని తలమీదపడే దృశ్యం బోర్డు మీద రాసే చాక్ పౌడిని పైనించి బస్తాలతో పోయించి స్లో మోషన్ లో తీశారు. నిజమైన జలపాతం లాగే వుంది!

మనవాళ్ల ప్రశంసలు:- పాటలు ప్రధానంగా వస్తూంటాయి. వెనక పాత్రలు మాట్లాడుతున్నా పెదాలు కదులుతూ వుంటాయి గానీ డైలాగులు వినిపించవు. మా వూరు నరసాపురంలో ప్రేక్షకులు 'సౌండు సౌండు' అని అరిచారట. సత్యజిత్ రాయ్ గారు ఢిల్లీలో చూసి బావుందీ లేదూ చెప్పలేదు కాని క్లుప్తంగా రెండే పాయింట్లు చెప్పారు. "The carpet on which sita sat is arabic design. There were no crotons in those times." సీతమ్మ వారు పాటపాడిన తోటలో ఓ ప్రక్క క్రోటను మొక్కలు కనిపించాయి ఆయనకి. అంత "నిశ్శితంగా" చూశారాయన. ఆయన్ని కలుసుకున్నప్పుడు ఆయనతో కలిసి తీయించుకున్న ఫోటోకి "The long and short of Indian cinema" అని పేరెట్టాను.

అవార్డ్స్ ఫంక్షన్స్ కి ఢిల్లీ వెళ్లినపుడు మరో తమిళ దిగ్దర్శకుడు కె.బాలచందర్ గారు భుజం మీద చెయ్యివేసి, "నేను గుడికెళ్లను. పూజలు చెయ్యను. నాస్తికుణ్ణనే చెప్పాలి. కానీ మీ సీతా కళ్యాణం చూసిన తర్వాత వారం రోజులు అవే దృశ్యాలు కళ్లకి కనిపిస్తూనే ఉన్నాయి" అని మెచ్చుకున్నారు.

కాస్ట్ పధ్నాలుగు లక్షలు.


-ఇంకా వుంది

ఈ సీరీస్ లోని మిగిలిన వ్యాసాలు

మా సినిమాలు:బాపు-మూడవ భాగంమా సినిమాలు:బాపు-ఐదో భాగం

**Share this:** Tweet 1 Like 3 Share 0

0



Add a comment...

Post to Facebook Posting as Bhamidipati Phani Babu (Not you?) Comment

Facebook social plugin

## ఇవి కూడా చదవండి:



మా సినిమాలు:బాపు-



మా సినిమాలు:బాపు-



మా సినిమాలు:బాపు-

- చిత్ర చరిత్ర (20)
- ప్రముఖులు (241)
  - పరిచయం (108)
  - ముఖాముఖి (19)
  - వ్యాసాలు (97)
- సినిమా సాహిత్యం (25)
- సినీ ఉద్యమాలు (32)
  - పరిచయం (10)
  - సినిమాలు-దర్శకులు (13)
- రన్నింగ్ కామెంట్రీ (390)
  - అభిప్రాయాలు (203)
  - పాడ్‌కాస్ట్ (6)
  - లంకెలు (30)
  - వార్తలు-ప్రకటనలు (161)
- వివిధ (71)
  - డాక్యుమెంటరీ సినిమా (13)
  - సంగీతం-సాహిత్యం (33)
    - ఆడియో/వీడియో (10)
    - వ్యాసాలు (23)
- విశ్లేషణ (132)
  - ప్రపంచ సినిమా (79)
  - భారతీయ సినిమా (58)
- వీడియో (18)
  - పూర్తినిడివి సినిమా (4)
  - లఘు చిత్రాలు (5)
- సమీక్ష (489)
  - ప్రపంచ సినిమా (137)
    - అమెరికా (63)
    - ఇంగ్లండ్ (13)
    - ఇటలీ (5)
    - ఇతర ప్రపంచ బాషలు (18)
    - ఇరాన్ (3)
    - కొరియా (3)
    - చైనా (1)
    - జపాన్ (14)
    - జర్మనీ (5)
    - పోలాండ్ (2)
    - ఫ్రెంచ్ (7)
    - స్పెయిన్ (2)
    - హంగరీ (2)



మా సినిమాలు:బాపు-



మా సినిమాలు:బాపు-



బాపు-ఒక పరిచయం(లాంటిది)



## అతిథి

నవతరంగం సభ్యులు కాని వారు ప్రచురించిన వ్యాసాలు అతిథి వ్యాసాలుగా కనిపిస్తాయి అంతే కానీ అతిథి అంటూ ఒక వ్యక్తి ఎవరూ లేరు.

→ అతిథి

« మా సినిమాలు:బాపు-మూడవ భాగం

మా సినిమాలు:బాపు-ఐదో భాగం »




Ads not by this site

## 7 Comments



**కె.మహేష్ కుమార్** REPLY

OCT 03, 2008 @ 05:01:04

అనుభవించి సినిమాలు తియ్యడం అంటే ఇదే! అది లేకుండా, కేవలం బాక్సాఫీసుకోసం కోసం చూస్తే బాక్సులు బద్దలయినా జీవితంలో అనుభూతులు మిగలవు. సినిమా సక్సెసైనా సంతృప్తిమాత్రం మిగలదు. తీస్తే సినిమా మనసుపెట్టి చెయ్యాలి..బాపులా తియాలి.



*vijaya kranthi* REPLY

OCT 03, 2008 @ 15:29:58

aaga leka bapu bomma site lonchi anni chadivesanandi...kaani malli chaduvutunte kottaga vunnai....Bapu ramana garlu eppatiki manam marchipolem.... telugu raayataniki avakasam ledu anduke....



*Srinivas* REPLY

OCT 04, 2008 @ 13:49:51

@ mahesh kumar,
Well said.



**చదువరి** REPLY

OCT 10, 2008 @ 06:14:18

మహేష్, బహు బాగా చెప్పారు.. తీస్తే బాపు లాగా తియ్యాలి.
ముత్యాల ముగ్గుకు జాతీయ అవార్డొద్దన్న ఆ చిన్న మనిషి ఎవరో!?
"ఓ పాత్ర గయ్యాళి అంటే సూర్యకాంతమ్మని పెట్టెయ్. మళ్లీ పాత్ర స్వభావం అదీ ఎస్టాబ్లిష్ చెయ్యడం ఫుటేజీ వేస్టు!" – ఇది నిజమైన కామన్‌సెన్సు.

ఇలాగ, బాపూరమణ, రావికొండలరావు లాంటివాళ్ళు మన సినిమాల కబుర్లు చెబుతూ ఉంటే ఎన్నైనా, ఎన్నాళ్ళైనా వినబుద్ధేస్తది. తెలుగు సినిమాకు ప్రామాణికంగా, శాస్త్రీయంగా ఒక చరిత్ర రాయాల్సొస్తే, వాళ్ళు దానికి కడు సమర్థులు. మనకా అదృష్టం ఉందా?

భారతీయ సినిమా (354)
ఇతర భాషలు (7)
కన్నడ (6)
తమిళం (23)
తెలుగు (182)
బెంగాలీ (8)
మలయాళం (6)
హిందీ (118)
Events (5)
Lead (242)

### సూర్య

REPLY

OCT 26, 2008 @ 10:31:59

నా అభిమాన దర్శకులు శ్రీ బాపు గారికి ఒక ప్రశ్న

భక్త కన్నప్ప చిత్రానికి అంత మంచి సంగీతం ఇచ్చిన సత్యం గారితో మళ్ళీ ఇంకొక సినిమా ఎందుకు చేయలేదు?

### రాజేంద్ర కుమార్ దేవరపల్లి

REPLY

OCT 26, 2008 @ 20:01:14

సూర్య గారు,మీకు తెలీనిదా?బాపు గారి ఆస్థానసంగీతదర్శకులు మామ మహదేవన్,బహుశా సత్యం గారు(కృష్ణం)రాజు గారి ఎంపికయ్యుండొచ్చు,గోపీకృష్ణ బ్యానరులో చాలావాటికి(రాఘువేంద్రరావు,దాసరి దర్శకులుగా ఉన్నప్పటికీ)సత్యం గారే సంగీతం కదా,అమరదీపం,సీతారాములు,మధురస్వప్నం,పైగా రాజుగారి బయట సినిమాలకూ ఆయనే సంగీతం సమకూర్చారు.మీరు అడిగిన ప్రశ్న నిజంగా నాకు ఇప్పటివరకూ తట్టనేలేదు సుమా!!

### *Venkat*

REPLY

APR 25, 2009 @ 10:36:53

After seeing movies from SAKSHI to SUNDARAKANDA i am not able to decide whether I am lucky to be in the age of when BAPU born, or Bapu is unlucky when his films could not get that much appreciation which they deserve. If god is there whenever bapu born let me also. I thank and appreciate Rama for giving such rich talents to Bapu and thanks again make me to observe and understand such versatile talented Bapu.

## Leave a Reply

Enter your comment here...


### నవతరంగం-సీరీస్

- అడూర్ తో ముఖాముఖి
- జాతీయ చలనచిత్ర పురస్కారాలు
- డాక్యుమెంటరీ సినిమా
- తెలుగు సినిమా దశ, దిశ
- నవతరంగం-ఫిల్మ్ స్టడీస్
- పిల్లిని-రక్షించండి
- ప్రపంచ చిత్ర చరిత్ర
- మా సినిమాలు:బాపు
- మొదటి సినిమా
- సినిమాటోగ్రఫీ

### మీ మాట

- Telugu Cinema News on ఫోకస్-2008
- సుజాత on Lucia – స్వప్న జీవితం
- Srinivas on బూతు చిత్రాలు - మరో సమానాంతర సినిమా!
- Indian Minerva on Lucia – స్వప్న జీవితం
- సత్య on Lucia – స్వప్న జీవితం
- sivajikcvag@gmail.com on Ugetsu-సినిమా సమీక్ష
- umamaheswar on కథానాయికల కథ
- భగవంతం on Grave of the Fireflies
- నాగరాజ్ on ఏక్ డాక్టర్ కీ మౌత్
- సూర్య ప్రకాష్ జోశ్యుల on As it is in Heaven

### తాజా వార్తలు

- వియోగ వేదనల – Brief Encounter: సలపరింతల గాయము, సాంత్వనల లేపనమూ!
- Lucia – స్వప్న జీవితం
- బెర్గ్ మెన్ ’ వైల్డ్ స్ట్రా బెర్రీస్
- The Cabinet of Dr Caligari – సమీక్ష
- జర్మన్ సినిమాలు-భావవ్యక్తీకరణ వాదం
- Midnight in Paris
- Werckmeister Harmonies – ఒక చింతన
- కెంజి మిజొగుచి – పరిచయం
- Beyond the Hills – విశ్వాసాలకి ఆవలివైపు
- Children of Heaven

### Top Posts & Pages

- వియోగ వేదనల - Brief Encounter: సలపరింతల గాయము, సాంత్వనల లేపనమూ!
- Lucia - స్వప్న జీవితం
- బూతు చిత్రాలు -మరో సమానాంతర సినిమా!
- Watch Movies Online
- ’మహేశ్ బాబు పూజారిని రక్షించుట’ అనబడు స్క్రీన్ ప్లే విధానం-STC-2
- సినిమాటోగ్రఫీ - 3
- మనకు తెలియని మన ఘంటసాల
- Midnight in Paris
- సినిమాటోగ్రఫీ – 4
- చలనచిత్రాలలో ఛాయాగ్రహణం

© నవతరంగం 2013
Powered by WordPress • Themify WordPress Themes

99acres.com®

Ads not by this site

అతిథి

భారతీయ సినిమా, విశ్లేషణ

andala ramudu, అందాలరాముడు, ఇంటి గౌరవం, కలియుగ, గోరంత దీపం, చక్రపాణి, తూర్పు వెళ్ళే రైలు, తెలుగు సినిమా, దర్శకులు, బంగారుపిచిక, బాపు, బాపు-రమణ, బుద్ధిమంతుడు, భక్త కన్నప్ప, మనవూరి పాండవులు, ముత్యాల ముగ్గు, రమణ, రావణాసురుడు, సంపూర్ణ రామాయణం, సాక్షి, సీతా కళ్యాణం, స్నేహం, bapu, bapu ramana, films of bapu, mutyala muggu, ramana

6 comments



# మా సినిమాలు:బాపు-ఐదో భాగం

Like Share 4 people like this. Be the first of your friends.

తరువాత సినిమా స్నేహం. మా సినిమాలకి పాతికకి పైగా సంగీతం ఇచ్చిన కె.వి.మహదేవన్ గారికి ఈ సినిమాల్లో (ఆరుద్ర రచనలు) పాటలు, “పోనీరా పోనీరా! పోయింది పొల్లు మిగిలింది చాలు, సరే సరే ఓరన్నా” మహా ఇష్టం. రాజేంద్రప్రసాద్ గారి మొదటి చిత్రం.

ఒక పాత్రికేయుడు (పేరు కనుక్కోకపోవడం నా తప్పిదం) మా గురించి రాస్తూ “సృష్టిలో తీయనిది స్నేహమేనోయీ” అంటే “మేం తీసాం మొర్రో” అంటారు వాళ్లు అని అతి చమక్ గా రాశారు.

రాజమండ్రీ బొమ్మూరు వద్ద షూటింగ్ చేస్తున్నపుడు సగం రోజులు మబ్బు కమ్మేసి సన్ లైట్ వుండేది కాదు. ఇషానార్య మాత్రం శాటిన్ గుడ్డ రిఫ్లెక్టర్ గా వాడి ఝూమ్మని షూటింగ్ జరిపేశాడు. సన్ లైట్ లేనందువల్ల షూటింగ్ ఆపేసిన మరో ఫిల్మ్ యూనిట్ మా లొకేషన్ కొచ్చి ఇషాన్ పనితనం ఆశ్చర్యంతో చూసేవారు.

ఔట్ డోర్ లొకేషన్స్ లో చెత్త చెదారం ఎక్కువై డ్రాబ్ గా కనిపిస్తుంటే చెక్కలు బద్దీలుగా కోయించి, తెల్ల పెయింట్ వేసిస్ దడిలా అటు ఇటూ వుంచితే అందంగా కనిపించేది.

రావు గోపాలరావుగారు హలంతో అన్న రమణగారి డైలాగు నాకు చాలా ఇష్టం. హలం విసుగ్గా “ఆబోతోడా – నీకూ నాకూ ఏట్రా సంబంధం” అంటే రావు గారు ’నీ మొగుడొదిలేశాడు నా పెల్లాం లేచిపోయింది అది సాల్దేటి” అంటాడు.

ప్రేక్షకులతో మాత్రం స్నేహం కుదరలేదు.



ఇహ మనవూరి పాండవులు. మాతృక పుట్టన్నగారి కన్నడ సినిమా అయినా రమణగారు కథనం బాగా మార్చి కృష్ణుడి పాత్ర ప్రవేశపెట్టారు. కృష్ణంరాజు గారు ఆ పాత్రకి అద్భుతంగా సరిపోయారు. ఇదే సినిమా “హం పాంచ్” పేరిట హిందీలో తీసినపుడు ఆ వేషం వేసిన సంజీవ్ కపూర్ అంతటివాడు “I can never replace that telugu boy with his smiling eyes” అనేవారు. ఆరుద్రగారి “సిత్రాలు సేయరా శివుడో శివుడా నువు మందేసి పాడరా నరుడా నరుడా” పాట గుర్తుందా?

నిర్మాత జయకృష్ణగారొచ్చి – “అర్జునుడి వేషానికి ఓ కుర్రాడొచ్చాడు చూడండి. మొగాడికి అంత పెద్ద కన్నుండదు” అన్నారు. ఆ వచ్చిన వాడు చిరంజీవి! పాండవులు ఆయన రెండో చిత్రం.




## నవతరంగం సీరీస్

అదూర్ తో ముఖాముఖి
జాతీయ చలనచిత్ర పురస్కారాలు
డాక్యుమెంటరీ సినిమా
తెలుగు సినిమా దశ, దిశ
నవతరంగం-ఫిల్మ్ స్టడీస్
పిల్లిని-రక్షించండి
ప్రపంచ చిత్ర చరిత్ర
మా సినిమాలు:బాపు
మొదటి సినిమా
సినిమాటోగ్రఫీ

## Recent Comments

**Telugu Cinema News**: Chala Manchi article rasaru...I think meru chala research ch...

**సుజాత**: చాలా బాగా రాశారు. సిని□□...

**Srinivas**: బూతు చిత్రాలు ఇంకా రావ...

**Indian Minerva**: పోయిన వారమే దొరికిందీ ...

**సత్య**: సినిమా చూడకముందు నెట్ ...

**sivajikcvag@gmail.com**: sir, i like ur attemt and you are educating with good hollyw...

**umamaheswar**: Request you all to read "Pakudu Rallu" telugu novel by Dr. R...

తదుపరి గొప్ప మళయాళీ తార అయిన గీత మొదటి సినిమా.

మొదటి రోజు షూటింగులో బాలు మహేంద్ర గారు షాట్ కి పన్నెండు రిఫ్లెక్టర్స్ వరసగా పెట్టారు. నేను హడలిపోయాను. నిర్మాత జయకృష్ణ గారు నా మొహం చూసి బాలుగారి వద్దకెళ్ళి 'బాపు గారిది ఇషాన్ ఆర్య స్టైలు. కంగారు పడుతున్నాడు రిఫ్లెక్టర్స్ చూసి' అనగానే మళ్ళీ ఆ సినిమాకు రెఫ్లెక్టర్ వాడలేదు.

రమణగారు లొకేషన్ చూసి మరీ స్క్రిప్ట్ రాస్తారు. రాజమండ్రి పరిసరాల్లో షూటింగు. కొండమీద కృష్ణుడి ఆలయం కింద క్షేత్రపాలకుడు శివుని గుడి. ఎదర నంది విగ్రహం. అది చూసి రావుగోపాలరావు గారితో వస్తున్న అల్లు రామలింగయ్య గారు (కన్నప్ప) "దొరగారూ ఈ విగ్రహం ఇక్కడటండీ! అమ్మమ్మా – తమ పెరట్లో ఉండాల్సింది కదండీ"

రావు: కన్నప్పా! మునగ చెట్టెంకిచ్చేస్తున్నావు పడితే నీ మీదే పడతాను. పచ్చడయిపోతావు.

అల్లు: అంతటి భాగ్యమా!

భాగ్యం తన మీ అంతటి వాడు పడడమా – చట్టి విరిగేట్టు దొరగారు పడడమా!

యస్.పి.బాలు గారి కంఠ తో కృష్ణంరాజుగారు పాడిన "పిచ్చి గాలి అరవకే" పాట గుర్తుందా? – ఒక్క గిటార్ మటుకే వాయిద్యం – (ఆరుద్ర గారి పాట మామ సంగీతం గుండె కదిలించి వేస్తాయి)

దుష్టుణ్ణి చంపితే అది వాడి హింసకు పరిష్కారం కాదు. వాడి కడుపున ఇంకో దుష్టుడు పుట్టుకొస్తాడు. హింసలు పడుతున్న ప్రజలంతా మేలుకుని ప్రతిఘటించడమే సరయిన మార్గం. ఇది అనంతం అన్నదే సినిమా థీమ్.

హీరో హీరోయిన్లు గానీ, ప్రేమ పాటలుగానీ, నో కాల్డ్ మషాలా లు గానీ లేకపోయినా ప్రేక్షకులు హర్షించారంటే కథ చెప్పిన తీరూ డైలాగులునూ.

ఇది హిందీలో 'హం పాంచ్' పేరిట బోనీ కపూర్ తీశారు. పాటలు మాత్రం చేసిన లక్ష్మీ కాంత్ ప్యారేలాల్, యస్.పి.బాలూ గారు చేసిన రీ-రికార్డింగ్ మహామెచ్చుకున్నారు.



మేకప్ లేకుండా వాణిశ్రీ గారు నటిమ్పిన చిత్రం 'గోరంత దీపం' నాకూ రమణ గారికీ అత్యంత ఇష్టమయిన చిత్రం. The one and only వాణిశ్రీ గారు ఎన్నెన్ని చినచిన్న సొగసులూ nuances చూపించిందో! అయినా చెయికాలింది.

గోరంత దీపం మద్రాసు వద్ద ఎన్నూరులో సముద్రం back waters మీద రైలు బ్రిడ్జి పక్కగా ఉన్న తోటలో తీసినా – మా సినిమాలన్నీ గోదారి మీదే తీసివున్నాం కాబట్టి పోదురూ అది గోదారే అన్నారు ప్రేక్షకులు.

ఇషానార్య Low key master! సూర్యరశ్మిలో శరీరం మీద చక్కని గులాబీ రంగు పూతపడేలా ఎక్స్పోజర్ ఇచ్చుకునేవాడు. అందువల్ల మేకప్ అవసరం లేదనేవాడు.

15 సెకండ్లు, అరనిమిషం వుండే కవితలు గజల్స్ టైపులో అక్కడక్కడ ప్రవేశ పెట్టాం. ఇది కొత్త ప్రయోగమే – పండలేదు గానీ.

కాస్ట్ 12 లక్షలు.




"తూర్పు వెళ్ళే రైలు" poet director భారతీ రాజా సినిమా రీమేక్. ఆ సినిమాలో ఇళయరాజాగారి సంగీతం అనుకరించకుండా యస్-పి.బాలు గారు అద్భుతమైన సంగీతం ఇచ్చారు. కొత్తమ్మాయి జ్యోతి క్లోజ్ షాట్ కి కెమ్రా కొంచెం ఎత్తుగా వుంచి తలవంచి పైకి చూడమ్మా అంటే "అబ్బా – కళ్ళు నొప్పెడుతున్నాయండీ" అనేది. తెరమీద చూసి "బాగానే ఉందండీ" అని అప్రూవ్ చేసింది.

కొన్ని సీన్ల కోసం మూడు కంపార్టుమెంట్లు ఒక ఇంజను రెండు రోజులు అద్దెకి తీసుకుని ధవలేశ్వరం పక్క కడియం స్టేషన్ లో షూటింగ్ చేశాం. నడుస్తున్న రైలుపెట్టె వెనక జ్యోతి


భగవంతం: అంతరిక్షపు వీధిలో ఎదు□...

నాగరాజ్: ఓ చక్కని సినిమా గురించ...

సూర్య ప్రకాష్ జోశ్యుల: చాలా కాలం క్రితం చూసిన...


## నవతరంగం రచయితలు


- అతిథి
- అరిపిరాల సత్యప్రసాద్
- కొత్తపాళీ
- గీతాచార్య వేదాల
- చక్రధర్
- జోశ్యుల సూర్యప్రకాశ్
- హరికృష్ణ మామిడి
- మేడేపల్లి శేషు
- రాకేశ్వర రావు
- రాజశేఖర్
- రాజేంద్ర కుమార్ దేవరపల్లి D
- ఆనంద్ వారాల
- వెంకట్ ఉప్పలూరి
- వెంకట్ శిద్దారెడ్డి
- శంకర్ కేశనకుర్తి
- సైఫ్ అలి గోరే సయ్యద్
- సౌమ్య
- మహేశ్ కుమార్ K
- పూర్ణిమ తమ్మిరెడ్డి
- Snigdha Nanduri
- V Chowdary Jampala


## విషయసూచిక


- చలన చిత్రోత్సవాలు (156)
  - అవార్డులు (45)
  - చూడదగ్గ చిత్రాలు (77)
  - డైరీ (19)
  - ఫిల్మ్ క్లబ్ (22)
- ఫిల్మ్ మేకింగ్ (59)
  - ఎడిటింగ్ (10)
  - దర్శకత్వం (28)
  - సినిమాటోగ్రఫీ (24)
- ఫిల్మ్ స్టడీస్ (288)

పరిగెడుతూ సుద్ద ముక్కతో ప్రేమలేఖ రాయాలి. ఆమె వెనకాలే ట్రాలీ మీద కెమెరాతో ఇషానార్య రైలు వేగం అందుకోలేక జ్యోతి తుళ్లి బోర్లపడింది. క్షణంలో ట్రాలీ ఆమె మీదనుంచి వెళ్ళిపోను. ఇషానార్య కాలు అడ్డం పెట్టి ట్రాలీ ఆపాడు. సడన్ గా ఆగినందువల్ల కిందపడి పచ్చడయిపోవలసిన కెమెరాని ఒడుపుగా పట్టుకుని ట్రాలీ మీంచి దూకేశాడు.



ఆ తరువాత కలియుగ రావణాసురుడు. ముందు ’ఒంటి తల రావణుడు’ అని పేరు పెడదామనుకున్నాం (అనగా ఒక తల అని) ప్రొడ్యూసరుగారు “ఒంటి తల – గుర్రం తల ఏవిటండీ” అన్నాడు. మాకా అర్థం అస్సలు తట్టలేదు. ఈ సినిమా చూడాలని జనానికీ తట్టలేదు.

నా అభిమాన తార శారదగారితో పనిచేయాలని 1967 సాక్షి సినిమానుంచి ప్రయత్నిస్తున్న ఆశ యిన్నాళ్ళకి నెరవేరింది.

దీనికి ముందర బాలూ మహేంద్ర గారు కెమెరా లోకేషన్ చింతపల్లి ఫోరెస్ట్. అనివార్య కారణాల వల్ల ఆయన వెళ్ళిపోతే బాబా ఆజ్మీ గారు వచ్చి పూర్తి చేశారు. బాలూ మహేంద్ర తీసిన రష్ చూసినపుడు బాబాతో ’ఏవయ్యా ఆయన తీసిన దృశ్యాలకీ అదే అడవిలో నువు తీసిన దృశ్యాలకీ ఇంత తేడా  వచ్చిందేవిటీ” అని అడిగితే – అతను “Balu Mahendra is the great Balu mahendra! I am only Baba Azmi” అన్నాడు. అదీ అతని సంస్కారం.

మరో పిట్ట కథ: శంకరాభరణం ఎనభై మూడో మాటూ చూడ్డానికి థియేటరుకెళ్లినపుడు ఇంటర్వెల్ లో ఇద్దరు కాన్వెంటు పాపలు పరుగున వచ్చి బుల్లి ముఖమల్ అట్టపుస్తకం ఇచ్చిఆటోగ్రాఫ్ అడిగారు. పెన్ను లేదమ్మా అన్నా. ఓ పాప బ్యాగ్ లోంచి కాంపస్ బాక్సు తీసి అందులోంచి పెన్సిలు తీసిచ్చింది. నేను సంతకం పెడుతూంటే చూసి “మీరు విశ్వనాథ్ గారు కారా” అనడిగింది. కాదమ్మా అన్నా. ఆటోగ్రాఫ్ పుస్తకం లాక్కుని ఫ్రెండుని “ఒసే – బాక్సులో లబ్బరుంటుంది – ఇలాతే” అంది.

ఔట్ డోర్ కెమెరా యూనిట్లు (యల్.వి.ప్రసాద్ గారి పెద్దబ్బాయి) ఆనంద్ బాబు గారి వద్దే తీసుకునే వాళ్ళం. మేమంటే ఆయనకు ఎంత ఇష్టమంటే – చివరగా వాళ్ళ ఆఫీసు నుంచి వచ్చే బిల్లులో రేట్లు కొట్టేసి తగ్గించేసేవారు. అందువల్ల మాకు తక్కువ బడ్జెట్ లో సినిమా తీస్తారన్న మంచి పేరొచ్చేది!


—ఇంకా వుంది

ఈ సీరీస్ లోని మిగిలిన వ్యాసాలు

మా సినిమాలు:బాపు-నాలుగో భాగంమా సినిమాలు:బాపు- ఆరవ భాగం

**Share this:** Tweet 4 Like 4 Share 0

0



Add a comment...

Post to Facebook Posting as Bhamidipati Phani Babu (Not you?) Comment

Facebook social plugin

## ఇవి కూడా చదవండి:



మా సినిమాలు:బాపు-



మా సినిమాలు:బాపు-



మా సినిమాలు:బాపు-


- చిత్ర చరిత్ర (20)
- ప్రముఖులు (241)
  - పరిచయం (108)
  - ముఖాముఖి (19)
  - వ్యాసాలు (97)
- సినిమా సాహిత్యం (25)
- సినీ ఉద్యమాలు (32)
  - పరిచయం (10)
  - సినిమాలు-దర్శకులు (13)
- రన్నింగ్ కామెంట్రీ (390)
- అభిప్రాయాలు (203)
- పాపకార్న్ (6)
- లంకెలు (30)
- వార్తలు-ప్రకటనలు (161)
- వివిధ (71)
  - డాక్యుమెంటరీ సినిమా (13)
  - సంగీతం-సాహిత్యం (33)
    - ఆడియో/వీడియో (10)
    - వ్యాసాలు (23)
- విశ్లేషణ (132)
  - ప్రపంచ సినిమా (79)
  - భారతీయ సినిమా (58)
- వీడియో (18)
  - పూర్తినిడివి సినిమా (4)
  - లఘు చిత్రాలు (5)
- సమీక్ష (489)
  - ప్రపంచ సినిమా (137)
    - అమెరికా (63)
    - ఇంగ్లండ్ (13)
    - ఇటలీ (5)
    - ఇతర ప్రపంచ భాషలు (18)
    - ఇరాన్ (3)
    - కొరియా (3)
    - చైనా (1)
    - జపాన్ (14)
    - జర్మనీ (5)
    - పోలాండ్ (2)
    - ఫ్రెంచ్ (7)
    - స్పెయిన్ (2)
    - హంగరీ (2)



మా
సినిమాలు:బాపు-



మా
సినిమాలు:బాపు-



బాపు-ఒక
పరిచయం(లాంటిది)



## అతిథి

నవతరంగం సభ్యులు కాని వారు ప్రచురించిన వ్యాసాలు అతిథి వ్యాసాలుగా కనిపిస్తాయి అంతే కానీ అతిథి అంటూ ఒక వ్యక్తి ఎవరూ లేరు.

→ అతిథి

« మా సినిమాలు:బాపు-నాలుగో భాగం

మా సినిమాలు:బాపు- ఆరవ భాగం »



Ads not by this site

## 6 Comments



### చదువరి

REPLY

**OCT 09, 2008** @ 12:36:07

“నేను సంతకం పెడుతూంటే చూసి “మీరు విశ్వనాథ్ గారు కారా” అనడిగింది….” ఈ వాక్యాలు చదూకుని సంతోషంగా వెళ్తున్నా. ఈ వరసలోని వ్యాసాలను ప్రచురిస్తున్నందుకు మీకు వేల వేల నెనరులు.



### శంకర్

REPLY

**OCT 09, 2008** @ 13:50:13


స్నేహం, కలియుగ రావణాసురుడు నాకు పరిచయం లేని సినిమాలు. ఆ మధ్య కృష్ణం రాజు, సుహాసిని నటించిన సినిమా(ఇందులోనే మా తెలుగు తల్లికి అన్న పాట ఉంటుంది) ఒకటి చూసి బాపూ ఇలాంటి సినిమాలు కూడా తీసారా అని ఫీలయ్యా…. అలాంటి సినిమాలు చాలా వున్నయన్న మాట గురువుగారి ఖాతాలో 😃 …

### చైతన్య క్రిష్ణ పాటూరు

REPLY

**OCT 09, 2008** @ 17:59:08

అసలు కథ కంటే పిట్ట కథ అదిరింది 😃



### రాజేంద్ర కుమార్ దేవరపల్లి

REPLY

**OCT 09, 2008** @ 18:39:07

@శంకర్ : ఆ సినిమా పేరు “బుల్లెట్” 😃

### సుజాత!(మనసులో మాట)

REPLY

**OCT 20, 2008** @ 12:35:00

“సృష్టిలో తీయనిది..” కి పాత్రికేయుడి చమత్కారం అదుర్స్!
గోరంత దీపం లో మేకప్ లేకుండా వాణిశ్రీ పర్వాలేదు కానీ సినిమా భలే బోరుగా ఉంటుంది. హీరోయిన్ విలన్ ఇంట్లో చేరాక ఇక చూడక్కర్లేదు, అనిపించేంత విసుగు పుట్టిస్తుంది.


జాకీ, కల్యాణ తాంబూలం అనే సినిమాలు కూడా బాపు తీశారంటే నమ్మాలనిపించదు నాకు!

ఈ వ్యాసాలు మాత్రం నవతరంగం రోజా చూసేలా చేస్తున్నాయి

భారతీయ సినిమా (354)
ఇతర భాషలు (7)
కన్నడ (6)
తమిళం (23)
తెలుగు (182)
బెంగాలీ (8)
మలయాళం (6)
హిందీ (118)
Events (5)
Lead (242)

### రాజేంద్ర కుమార్ దేవరపల్లి

REPLY



**OCT 20, 2008** @ 13:07:49

సుజాత గారు,జాకీ చాల నయం,కళ్యాణతాంబూలం సంగతి నిజమే గాని,కె.విశ్వనాధ్ గారివి రెండు ఆణిముత్యాలున్నాయి,కాలాంతకులు,అల్లుడు పట్టిన భరతం అని అవి కూడా మీరు చూసి తీరాలని మనవి చేస్తున్నా అధ్యక్షా!!! 😀

## Leave a Reply

Enter your comment here...

## నవతరంగం-సీరీస్

- అడూర్ తో ముఖాముఖి
- జాతీయ చలనచిత్ర పురస్కారాలు
- డాక్యుమెంటరీ సినిమా
- తెలుగు సినిమా దశ, దిశ
- నవతరంగం-ఫిల్మ్ స్టడీస్
- పిల్లిని-రక్షించండి
- ప్రపంచ చిత్ర చరిత్ర
- మా సినిమాలు:బాపు
- మొదటి సినిమా
- సినిమాటోగ్రఫీ

## మీ మాట

- Telugu Cinema News on ఫోకస్-2008
- సుజాత on Lucia – స్వప్న జీవితం
- Srinivas on బూతు చిత్రాలు - మరో సమానాంతర సినిమా!
- Indian Minerva on Lucia – స్వప్న జీవితం
- సత్య on Lucia – స్వప్న జీవితం
- sivajikcvag@gmail.com on Ugetsu-సినిమా సమీక్ష
- umamaheswar on కథానాయికల కథ
- భగవంతం on Grave of the Fireflies
- నాగరాజ్ on ఏక్ డాక్టర్ కీ మౌత్
- సూర్య ప్రకాష్ జోశ్యుల on As it is in Heaven

## తాజా వార్తలు

- వియోగ వేదనల – Brief Encounter: సలపరింతల గాయము, సాంత్వనల లేపనమూ!
- Lucia – స్వప్న జీవితం
- బెర్గ్ మెన్ ' వైల్డ్ స్ట్రా బెర్రీస్
- The Cabinet of Dr Caligari – సమీక్ష
- జర్మన్ సినిమాలు-భావవ్యక్తీకరణ వాదం
- Midnight in Paris
- Werckmeister Harmonies – ఒక చింతన
- కెంజి మిజొగుచి – పరిచయం
- Beyond the Hills – విశ్వాసాలకి ఆవలివైపు
- Children of Heaven

## Top Posts & Pages

- వియోగ వేదనల - Brief Encounter: సలపరింతల గాయము, సాంత్వనల లేపనమూ!
- Lucia - స్వప్న జీవితం
- బూతు చిత్రాలు -మరో సమానాంతర సినిమా!
- Watch Movies Online
- 'మహేశ్ బాబు పూజారిని రక్షించుట' అనబడు స్క్రీన్ ప్లే విధానం-STC-2
- సినిమాటోగ్రఫీ - 3
- Midnight in Paris
- మనకు తెలియని మన ఘంటసాల
- సినిమాటోగ్రఫీ – 4
- బెర్గ్ మెన్ ' వైల్డ్ స్ట్రా బెర్రీస్


© నవతరంగం 2013
*Powered by WordPress • Themify WordPress Themes*

**Important message**

Earn **RS 332,764** per month working from home on the internet

OK

Ads not by this site



అతిథి

భారతీయ సినిమా, విశ్లేషణ

కన్నడ, కృష్ణ, కృష్ణావతారం,

వంశగౌరవం, వంశవృక్షం, వియ్యంకుడు, శ్రీదేవి

5 comments







# మా సినిమాలు:బాపు- ఆరవ భాగం

Like Share 4 people like this. Be the first of your friends.

నెక్స్ట్! 'రాజాధిరాజు'. తెల్లారకుండానే Bangalore palace కి బాబా నేనూ వెళ్ళిపోయేవాళ్లం. చెట్లలోంచి ఉదయసూర్య కిరణాలు వస్తూంటే షూట్ చెయ్యాలని మా అత్రుత. స్టాఫ్ గానీ నటులు గానీ ఎవరూ వచ్చేవారు కాదు. కానీ చివర రిజల్ట్ చక్కగా వచ్చింది. డెవిల్ గా నూతన్ ప్రసాద్ అద్భుతంగా పోషించారు. సుమలత మొదటి సినిమా. దాంట్లో నా అభిమాన డ్యాన్స్ మాస్టర్ సీనుగారు ఒక పాటచేస్తూ అమ్మాయిలను పడుకోబెట్టి ఒక మూమెంట్ ఇప్పించారు. లాంగ్ షాట్ లో చూస్తుంటే సముద్ర కెరటాలు ఊగుతున్నట్టుగా కనబడ్డాయి. ఇప్పటికీ మర్చిపోలేను. భక్తురాలిగా నటించిన శారదగారు తెల్లగౌనుతో సెట్ లోకి వస్తుంటే ఆకాశం నుంచి angel దిగివచ్చినంతగా వెలుగు నిండిపోయేది!

నిర్మాత అశక్తత కారణంగా టైటిల్స్ – నా వద్దనున్న old Christian Biblical paintings మీద superimpose చేయించి 'star wars' theme music యధాతధంగా దింపేశాను. మన దేశంలో కాపీరైట్ కన్నా 'రైట్ టు కాపీ' వుంది కనుక.

నా దగ్గరున్న Fantasy locations పుస్తకాలలోంచి నల్లగా ఉండే చోట్ల మాస్క్ చేసి – నూతన్ ప్రసాదూ, విజయచందరూ అక్కడ నడుస్తూన్నట్టు కెమెరామన్ లోక్ సింగ్ మాయాజాలం చేశాడు.

ఇండియన్ సినిమాలు విదేశీ ఫెస్టివల్స్ ఎంపిక చేసే జ్యూరీ చైర్మన్ శ్యాం బెనగల్ గారు, సినిమాని one of the very beautiful films I have seen అని మెచ్చుకున్నారు. కానీ సినిమా ఫెస్టివల్స్ కీ నోచుకోలేదు ప్రేక్షకులు చూడ్డానికీ నోచుకోలేదు. Dethroning of God by the Devil అనే కిరస్తానీ ఇతివృత్తం కనుక ఓ ప్రేక్షకుడన్నట్టు "వైరైటీ గా ఉందిరా - కానీ అర్థమై చావలేదు".



తరువాత 'వంశవృక్షం'. కన్నడ కవి బైరప్పగారి గొప్ప నవల. కానీ ప్రేక్షక మహాశయులు so what అన్నారు. హిందీ నటుడు అనిల్ కపూర్ మొదటి చిత్రం. జ్యోతి కుమారుడుగా కుర్రాడు కావలసి వచ్చాడు. షూటింగ్ చూడ్డానికి వచ్చిన గుంపులో ఓ పెద్ద కళ్ల కుర్రాడు కనిపించాడు. మధు అతని పేరు. అతని చేత ఆ వేషం వేయించాం. బాగా నప్పింది. సోమయాజులు గారు ఇహ చెప్పనక్కర్లేదు.

మావగారు సాంప్రదాయం, వంశగౌరవం నమ్మినవాడు. మొగుడు పోయిన కోడలు రోజూ లాంచీలో వెళ్ళి రాజమండ్రి కాలేజీలో చదువుకుంటుంది.తిరిగి వచ్చేటప్పుడు మావగారు మనవడితో లాంచీ రేవుకి వెళ్ళి ఇంటికి తీసుకు రావడం అలవాటు.

## నవతరంగం సిరీస్

అడూర్ తో ముఖాముఖి
జాతీయ చలనచిత్ర పురస్కారాలు
డాక్యుమెంటరీ సినిమా
తెలుగు సినిమా దశ, దిశ
నవతరంగం-ఫిల్మ్ స్టడీస్
పిల్లిని-రక్షించండి
ప్రపంచ చిత్ర చరిత్ర
మా సినిమాలు:బాపు
మొదటి సినిమా
సినిమాటోగ్రఫీ

## Recent Comments

**Telugu Cinema News**: Chala Manchi article rasaru...I think meru chala research ch...

**సుజాత**: చాలా బాగా రాశారు. సిని□□...

**Srinivas**: బూతు చిత్రాలు ఇంకా రావ...

**Indian Minerva**: పోయిన వారమే దొరికిందీ ...

**సత్య**: సినిమా చూడకముందు నెట్ ...

**sivajikcvag@gmail.com**: sir, i like ur attemt and you are educating with good hollyw...

**umamaheswar**: Request you all to read "Pakudu Rallu" telugu novel by Dr. R...

యవ్వనంలో ఉన్న కోడలు -ఓ నాడు తను మళ్ళీ పెళ్లి చేసుకుంటానని ఉత్తరం రాసిపెట్టి కాలేజీకి వెళ్ళిపోతుంది.

సాయంత్రం మావగారు లాంచీరేవు వద్ద పేచివుంటాడు, పక్కన పనిమనిషి మనవణ్ణి ఎత్తుకుని లాంతరు పట్టుకుని ఉంటుంది. లాంచీలి వచ్చిపెడతాయి. కోడలు రాదు. (విధవావివాహం) మళ్ళీ పెళ్లి చేసుకునుంటుందని పెద్దాయన ఖరారు చేసుకుంటాడు. ఆఖరి లాంచీ వెళ్ళిపోతుంది. మనవడు "తాతగారూ – అమ్మ రాలేదేం" అనడుగుతాడు. పెద్దాయన (సోమయాజులు గారు) "చీకటి పడింది కదమ్మా దారి తప్పివుంటుంది" అంటాడు. ఇది సినిమాలో ఇంటర్వెల్ కార్డు ముందు రమణగారి డైలాగు.

'రాధా కళ్యాణం' తమిళ జీనియస్ భాగ్యరాజా చిత్రం రీమేక్. రాధిక లాంటి గొప్ప నటితో పనిచేసే అవకాశం కలిగింది. చాలాబాగా ఆడింది.

ఆపై 'త్యాగయ్య'. నలభై ఐదు పైగా స్వామి వారి కీర్తనల మకుటాల ఆధారంగా రమణగారు అద్భుతమైన సీన్లు కల్పించారు. కె.ఆర్.విజయ గారు త్యాగయ్య భార్యగా నటించింది. ఎంతో గొప్పగా నటిమ్చినా సోమయాజులుగారిని ప్రొటీన్ రిచ్ త్యాగయ్య అనేశారు జనం.

1982 లో పదిహేనేళ్ల తరువాత కృష్ణ గారితో పనిచేశా. 'కృష్ణావతారం'. శ్రీదేవిది చిన్న వేషం. మీతో పని చేసే అవకాశం రాకరాక వస్తే ఇదేమిటండీ అని బాధపడింది. కృష్ణగారిది గొప్ప sense of humour. మా డ్యాన్సు డైరెక్టరు సీనుగారితో "పాపం బాపుగారు సాక్షి తరువాత పదిహేనేళ్ళయింది కదా – నటనలో ఇంప్రూవ్ అయింటానని అనుకుని రెండో టేక్ అడుగుతున్నాడు. ఏం మారలేదని హామీ ఇవ్వండి" అని పకపకానవ్వారట.



నేనెప్పుడు openings కి వెళ్ళను. భయం. దీనికి మాత్రం వెళ్ళా. సినిమాలో ఒక పాత్ర కష్ణగారిని 'ఒరే వెధవా' అని తిడతాడు. హాలంతా గోలగోల చేసేసింది. అదీ కృష్ణగారి super stardom" సినిమా అవగానే ఒకాయన వచ్చి షేక్ హ్యాండిచ్చి 'congrats గొప్ప ఫ్లాప్ తీశారు' అని మెచ్చుకున్నాడు. కానీ సినిమా బాగా ఆడింది. లాభాలొచ్చాయి. చాలా అప్పులు తీర్చగలిగాము.

Cost పదిహేడు లక్షలు.

'ఏది ధర్మం ఏది న్యాయం' ఇన్సాఫ్ కా తరాజు అన్న హిందీ చిత్రానికి రీమేక్. కేసు ఓడిపోయింది.

లాభాల్లో చూస్తే తమిళ మహాకవి శ్రీ కణ్ణదాసన్ మా ఆఫీసుని పావనం చేశారు. కె.వి.మహదేవన్ గారు త్యాగయ్య కీర్తన 'వరదరాజ నిన్నే కోరి వచ్చితిరా' వింటూ మురిసిపోయి అదే వరసలో ఓ పాట కట్టారు.



1982 లో అన్నపూర్ణ మధుసూధనరావుగారు – శ్రీ కె.వి, శ్రీ ఆదుర్తి పనిచేసిన అన్నపూర్ణ సంస్థ వారికి ఒక సినిమా చెయ్యమని పిలిచిన రోజు నాకు చాలా గొప్పరోజు. సినిమా 'పెళ్ళీడు పిల్లలు'. మహానుభావులు శ్రీశ్రీ, ఆత్రేయ, యం.యస్,విశ్వనాధన్ గార్లతో పనిచేసే అదృష్టం కలిగింది. మధుసూధనరావుగారు ఇచ్చిన సౌకర్యాలూ చూపిన ప్రేమా మరిచిపోలేను. ఎటిచ్చీ మాన్యులు శ్రీ ఆత్రేఉల శ్రీ యం.యస్.విశ్వనాధన్ – డైరెక్టరుగా నేను చిన్న సూచన యిస్తే గసురుకున్నారు. అదో చేదు జ్ఞాపకంగా మిగలిపోయింది. పూజ్యులు తిరుమల రామచంద్రగారు అంటూండేవారు "నువ్వెంత గొప్పవాడివైనా నీ మేలూ, కీడూ, నీ గొప్పా నీ మాటలపై ఆధారపడి వుంటుంది. కనుక ఎలాటి పొరబాటూ లేకండా ఎంతో ఆలోచించి మాట్లాడాలి"

సూర్యకాంతమ్మ గారి తరువాత అంతటి తెలుగుతనం మాటవరస కలిగిన రమాప్రభతో మొదటిసారి పని చేశాను.

1984 లో ఇద్దరు సినీ మహానుభావులతో పని చేశా - ఇళయరాజా – చిరంజీవి. చిత్రం 'మంత్రిగారి వియ్యంకుడు'. చిరంజీవిగారు డీంట్లో ఫైట్లు కూడా డ్యాన్సులంత సొగసుగా చేశారు. అప్పుడప్పుడే వస్తున్న English song graphics వాడిన కొన్ని పాటల్ని ఇప్పటికీ ఆయన ప్రస్తావిస్తారు. 'ఎందరో మహానుభావులు' శ్రీ రాగం కీర్తనలో స్వర ప్రస్తావన భాగాలతో


భగవంతం: అంతరిక్షపు వీధిలో ఎదు�…

నాగరాజ్: ఓ చక్కని సినిమా గురించ…

సూర్య ప్రకాష్ జోశ్యుల: చాలా కాలం క్రితం చూసిన…

## నవతరంగం రచయితలు

అతిథి
అరిపిరాల సత్యప్రసాద్
కొత్తపాళీ
గీతాచార్య వేదాల
చక్రధర్
జోశ్యుల సూర్యప్రకాశ్
హరికృష్ణ మామిడి
మేడేపల్లి శేషు
రాకేశ్వర రావు
రాజశేఖర్
రాజేంద్ర కుమార్ దేవరపల్లి D
ఆనంద్ వారాల
వెంకట్ ఉప్పలూరి
వెంకట్ శిద్దారెడ్డి
శంకర్ కేశనకుర్తి
సైఫ్ అలి గోరే సయ్యద్
సౌమ్య
మహేశ్ కుమార్ K
పూర్ణిమ తమ్మిరెడ్డి
Snigdha Nanduri
V Chowdary Jampala

## విషయసూచిక

చలన చిత్రోత్సవాలు (156)
అవార్డులు (45)
చూడదగ్గ చిత్రాలు (77)
డైరీ (19)
ఫిల్మ్ క్లబ్ (22)
ఫిల్మ్ మేకింగ్ (59)
ఎడిటింగ్ (10)
దర్శకత్వం (28)
సినిమాటోగ్రఫీ (24)
ఫిల్మ్ స్టడీస్ (288)

ఇళయరాజా గారు మంచి పాట చేశారు – “దోస్తీ జబర్ దస్తీ”

నా అభిమాన దర్శకుడు మహేంద్రన్ తీసిన ’ముళ్లుం మలరుం’ అనే దానికి రీమేక్ ’సీతమ్మ పెళ్లి’. రజనీకాంత్ గారి వేషాన్ని మోహన్ బాబు గారు అంత అద్భుతంగానూ పోషించారు. నాలుగు రోజుల షూటింగు అయిన తరువాత ఆయనున్న హొటల్కి వెళ్లి “అయ్యా ఎంత గొప్పగా చేస్తున్నారంటే ప్రతీషాటుకీ మీ వద్దకొచ్చి చెప్పలేను. అందువల్ల మోహన్ బాబూ – పిక్చరంతటికీ ఇవే నా జోహార్లు” అని చెప్పాను. యస్.పి.బాలుగారి సంగీతం అంతకన్నా బావుంటుంది. కానీ జనం సీతమ్మ పెళ్ళికి రాలేదు. తమాషా ఏంటంటే ఇదే మిధున్ చక్రవర్తి పద్మినీ కొల్హాపురీతో హిందీలో ప్యారీ బెహనా అని తీస్తే పెద్ద హిట్టయింది. తన్వి అనే అమ్మాయి మొదటి చిత్రం. ఆమె old Hindi star ఉషాకిరణ్ కుమార్తె. సినిమా జరుగుతూంటే ఆమే మా కెమెరామన్ బాబా అజ్మీ మనసులిచ్చిపుచ్చుకున్నారు. అమ్మాయి వాళ్ళు మహారాష్ట్ర బ్రామ్మలు. తురకబ్బాయితో పెళ్లికొప్పకోలే. మతం మార్చుకోమన్నారు. బాబా నాన్సెన్స్ అన్నాడు. బాబా తండ్రి మహాకవి కైఫీ ఆజ్మీ “నాయనా నీకు నిజంగా ఆ అమ్మాయి కావాలంటే వాళ్ళు కోరినట్టు పేరు మార్చుకో. మతం మారినంత మాత్రాన మనుషులు మారరు” అన్నారట.


—ఇంకా వుంది

ఈ సిరీస్ లోని మిగిలిన వ్యాసాలు

మా సినిమాలు:బాపు-ఐదో భాగంమా సినిమాలు:బాపు- చివరి భాగం

**Share this:** Tweet 0 Like 4 Share 0

0



Add a comment...

Post to Facebook Posting as Bhamidipati Phani Babu (Not you?) Comment

Facebook social plugin

## ఇవి కూడా చదవండి:



మా సినిమాలు:బాపు-



మా సినిమాలు:బాపు-



మా సినిమాలు:బాపు-



మా సినిమాలు:బాపు-



మా సినిమాలు:బాపు-



మా సినిమాలు:బాపు-




## అతిథి

నవతరంగం సభ్యులు కాని వారు ప్రచురించిన వ్యాసాలు అతిథి వ్యాసాలుగా కనిపిస్తాయి అంతే కానీ అతిథి అంటూ ఒక వ్యక్తి ఎవరూ లేరు.
→ అతిథి

« మా సినిమాలు:బాపు-ఐదో భాగం

మా సినిమాలు:బాపు- చివరి భాగం »

చిత్ర చరిత్ర (20)
ప్రముఖులు (241)
పరిచయం (108)
ముఖాముఖి (19)
వ్యాసాలు (97)
సినిమా సాహిత్యం (25)
సినీ ఉద్యమాలు (32)
పరిచయం (10)
సినిమాలు-దర్శకులు (13)
రన్నింగ్ కామెంట్రీ (390)
అభిప్రాయాలు (203)
పాపకార్న్ (6)
లంకెలు (30)
వార్తలు-ప్రకటనలు (161)
వివిధ (71)
డాక్యుమెంటరీ సినిమా (13)
సంగీతం-సాహిత్యం (33)
ఆడియో/వీడియో (10)
వ్యాసాలు (23)
విశ్లేషణ (132)
ప్రపంచ సినిమా (79)
భారతీయ సినిమా (58)
వీడియో (18)
పూర్తినిడివి సినిమా (4)
లఘు చిత్రాలు (5)
సమీక్ష (489)
ప్రపంచ సినిమా (137)
అమెరికా (63)
ఇంగ్లండ్ (13)
ఇటలీ (5)
ఇతర ప్రపంచ భాషలు (18)
ఇరాన్ (3)
కొరియా (3)
చైనా (1)
జపాన్ (14)
జర్మనీ (5)
పోలాండ్ (2)
ఫ్రెంచ్ (7)
స్పెయిన్ (2)
హంగరీ (2)



Ads not by this site

## 5 Comments

**K మహేశ్ కుమార్** REPLY
**OCT 18, 2008** @ 03:11:42

ఒక్కోభాగం చదివినప్పడు, "ఈ అనుభవాలూ,జ్ఞాపకాలకోసం కాకపోతే మరెందుకు సినిమా తియ్యడం?" అనిపిస్తుంది.

**సుజాత** REPLY
**OCT 18, 2008** @ 18:28:33

నేను వంశవృక్షం మా టీవీ లో ప్రసారం అవుతుండగా మధ్యలోంచీ చూసాను. కోడలు, అనిల్ కపూర్ తో పెళ్ళి చేసేసుకున్నాక దగ్గర్నుంచీ. ఈ సినిమా ఎవరు తీసారో అపుడు తెలియదు. కోడలు తరవాత ఎన్నో సార్లు లేబర్ లో ఉండగా తీసిన సీన్లు చూసి.. ఇంత నేచురల్ గా ఎవరు తీస్తారు అబ్బా అని ఆశ్చర్యం వేసింది. తీరా నా ఇంటరెస్టు హెచ్చించి పాకాన పడ్డాకా, కరెంటు పోయింది. ఈ సినిమా ఆనుపానులు ఇన్నాళ్ళకి ఇక్కడ తెలిసాయి. ఈ సినిమా చాలా బావుంది. ఆఖర్న ఏమయిందో అన్న బాధతోనే చచిపోతానేమో ! ఎవరైనా కనీసం కథ చెప్పినా బావుండిపోను!! బాపు గారికైతే, ఈ సినిమాకి బోల్డు దణ్ణాలు పెట్టొచ్చు.

**రాజేంద్ర కుమార్ దేవరపల్లి** REPLY
**OCT 18, 2008** @ 19:44:07

సుజాత గారు,మీరు అంత నిరాశపడక్కరలేదు.మీకా సినిమా సీడీల రూపంలో దొరుకుతుంది,రెండోది,మొదటా నవల చదవండి,రెంటినీ అన్వయిస్తూ ఇక్కడ ఒక ధారావాహిక రాయండి,ఇప్పటినుంచే ఎదురుచూస్తున్నాం 😃

***Phani Pradeep*** REPLY
**OCT 19, 2008** @ 05:07:30

మొదటి సారి "వంశ వృక్షం" చూస్తుంటే కొంచెం బోరు కొట్టిన మాట నిజం, కాని మొత్తం చూసాకా ఏదో మంచి సినిమా చూశానన్న అనుభూతి కలిగింది. ఈ సినిమా క్లైమాక్స్ సీన్లు చాలా బాగుంటాయి.
Ofcrs, I seen this movie more than 3 times.

**సుజాత!(మనసులో మాట)** REPLY
**OCT 19, 2008** @ 11:54:20

పైన వంశవృక్షం సినిమా సగం నుంచి చూసిన సుజాత గారెవరండోయ్? నేను ఆ సినిమా ముప్పై సార్లు పూర్తిగా టీవీలోనే చూశాను. ఊహ తెలీని వయసులో ఫుల్లుగా సినిమా థియేటర్లో కూడాను!

అనిల్ కపూర్ తప్పించి సినిమా అంతా బాగానే ఉంటుంది. కోడలు తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించిన అసహాయుడైన మామగారిగా సోమయాజులు నటన శంకరాభరణం కంటే ఇందులో నాకు బాగా నచ్చింది.

క్లయిమాక్స్ కూడా! తన వంశానికి మచ్చ ఉన్నదని తెలుసుకున్న అతడు దాన్ని గుండెల్లోనే దాచేసుకుని డాంబికంగా కనపడేచు!(అలా చేస్తే కథ ఉండదనుకోండి)కానీ అతడు పశ్చాత్తాపుడవుతాడు. అందుకే కోడల్ని క్షమించి, మనవడిని తీసుకెడతాడు.

"తాతగారూ, అమ్మ ఇంకా రాలేదేం?" అన్న ప్రశ్నకు
"చీకటి పడింది కదా, దారి తప్పి ఉంటుంది " అనే డైలాగు చాలా రోజులు గుర్తుండే డైలాగ్ గా చెప్పొచ్చు!
"నిండింది నూరేళ్ల బ్రతుకు మిగిలింది ఈ చిన్ని గురుతు" అనే సిచ్యుయేషన్ పాట,టైటిల్సప్పుడు వచ్చే "వంశీ కృష్ణా" పాట బాగుంటాయి.

## Leave a Reply

Enter your comment here...

- భారతీయ సినిమా (354)
  - ఇతర భాషలు (7)
  - కన్నడ (6)
  - తమిళం (23)
  - తెలుగు (182)
  - బెంగాలీ (8)
  - మలయాళం (6)
  - హిందీ (118)
- Events (5)
- Lead (242)

© నవతరంగం 2013

*Powered by WordPress • Themify WordPress Themes*

Ads not by this site



అతిథి

భారతీయ సినిమా, విశ్లేషణ

కళ్యాణ తాంబూలం, జాకీ, పెళ్ళిపుస్తకం, బాపు, బాపు-రమణ, సీతమ్మ పెళ్ళి, bapu ramana, bapuramana, bapuramaneeyam, films of bapu

10 comments



# మా సినిమాలు:బాపు- చివరి భాగం

Like Share 15 people like this. Be the first of your friends.

'సీతమ్మ పెళ్ళి' తర్వాత తీసిన 'బుల్లెట్' తుస్సుమంది.

రేలంగి గారు చక్రపాణి దగ్గరకెళ్ళి "నాకెందుకు విజయాలో వేషం ఇవ్వలేదు? నేను రమణారెడ్డిలా కామెడీ విలన్ చెయ్యలేననా" అన్నారట. చక్రపాణిగారు – నువు చెయ్యగలవు గానీ జనం చూడద్దూ" అన్నారు. అలాగా – నువ్వు బులెట్టు బాగానే తీశావు – గానీ ఫలానా లాటి సినిమాలు మీనించి expect చేసే జనం చూడద్దూ!

'జాకీ' రేసుల్లో సరిగ్గా పరిగెట్టలేదు.

బాలుగారి సంగీతం "అలా మండిపడకే జాబిలీ" గుర్తుందా!

"కళ్యాణ తాంబూలం" పండలేదు. కానీ ఊటీలో తీసిన కొన్ని దృశ్యాలు చూసి ఒక ఎన్నారై ఇవి ఏ దేశంలో తీశారు అని అడిగారు. బయట మేం చేసిన సినిమాల్లో హరికృష్ణ గారు అన్ని విధాలా గొప్ప నిర్మాత.

ఆ తరువాత 'పెళ్ళిపుస్తకం'. రావి కొండలరావు గారు మిస్సమ్మ కథ తిరగేసి ఇచ్చారు. నంది అవార్డే కాక జనం కూడా రివార్డిచ్చారు. చాలా గొప్ప నటుడు రాజేంద్రప్రసాద్ – కొత్తనటి దివ్యవాణి.



కొంతభాగం మా మిత్రులు NCL రాజుగారి తోటలో తీశాం. రమణగారు అక్కడ చక్రాలు లేని రైలుపెట్టి ఉండడం చూసి గుమ్మడిగారి పాత్రకి చక్కని సీను రాశారు. సినిమాలో "అసూయ అసలైన ప్రేమకి ధర్మామీటరు" అన్న డైలాగు చాలా ఇష్టం.

ఆరుద్రగారి "శ్రీరస్తు శుభమస్తు" పాట షూటింగుకి మా ఆర్టువారు కళ్యాణమండపం అద్దె, డెకొరేషన్సు, జూనియర్సు, వార కాస్ట్యూమ్సు లెక్కేసి పొడుగాటి జాబితా తెచ్చారు. వద్దనుకుని ఓ తమాషా చేశాం. ఓ గదిలో నాలుగిటుకలూ పుల్లలూ, కాస్తమంట, ముగ్గులు, నాలుగు అరటి పిలకలు, నాలుగు మామిడి రెమ్మలు, ఓ కొబ్బరి బొండాం, మంగళ సూత్రం, పుపు కలిపిన బియ్యం ఓ పళ్ళెం, రెండు కర్రలకి పూలదండలు అమర్చుకుని Tight Close shots తో ఓ పూటలో పాట ముగించేశాం. హీరో హీరోయిన్లు తప్ప జూనియర్సు లేరు. అక్షింతల వేసన చేతులు కూడా మా యూనిట్ వాళ్ళవే!

క్లైమాక్సు రాసుకుని రమణగారు పద్మాలయ స్టూడియోస్ లో పెద్ద ఫ్లోరు బుక్ చేశారు. వేరే షూటింగులో ఉన్న సమయంలో క్రాంతి కుమార్ గారు ''సీతారామయ్య గారి మనుమరాలు' (What a picture!) కి రెండు నెలలు అదే ఫ్లోర్ అడిగారని తెలిసింది. పద్మాలయ హనుమంతరావుగారు "చూస్తే ఇది పెద్ద గిరాకీ – కానీ రమణ గారికి మాటిచ్చాశానే" అని



## నవతరంగం సిరీస్

అడూర్ తో ముఖాముఖి
జాతీయ చలనచిత్ర పురస్కారాలు
డాక్యుమెంటరీ సినిమా
తెలుగు సినిమా దశ, దిశ
నవతరంగం-ఫిల్మ్ స్టడీస్
పిల్లిని-రక్షించండి
ప్రపంచ చిత్ర చరిత్ర
మా సినిమాలు:బాపు
మొదటి సినిమా
సినిమాటోగ్రఫీ

## Recent Comments

Telugu Cinema News: Chala Manchi article rasaru...I think meru chala research ch...

సుజాత: చాలా బాగా రాశారు. సిని□□...

Srinivas: బూతు చిత్రాలు ఇంకా రావ...

Indian Minerva: పోయిన వారమే దొరికింది ...

సత్య: సినిమా చూడకముందు నెట్ ...

sivajikcvag@gmail.com: sir, i like ur attemt and you are educating with good hollyw...

umamaheswar: Request you all to read "Pakudu Rallu" telugu novel by Dr. R...

ఇరకాటంలో పడ్డారని తెలిసింది. రమణగారు వెంటనే తనంతటతనే ఆ ఫ్లోరు అక్కరలేదని కబురు చేసి NCL రాజు గారి తోటలో చక్రాలు లేని రైలు పెట్టి కి పాయింటుగా పెట్టుకుని ….అంతా తిరగరాసి షూటింగు పూర్తి చేశారు.



1992 లో యన్.టి.రామారావు గారు పిలిచి ‘లవకుశ ‘ తీద్దామన్నారు. ‘మీకు మీరే పోటీ అవుతారు. పైగా పుల్లయ్యగారి లవకుశని మించి తీయడం అసాధ్యం’ అన్నాము. శ్రీనాధకవి జీవితం తీయమన్నారు. “శ్రీనాధుడు దివ్యంగా భోగాలనుభవించి చివరి రోజుల్లో చితికిపోయాడు. తోటరాముడు రాజైతే జనం చూస్తారు గానీ వుల్టా అయితే రిస్కు కదా” అని రమణగారన్నా కూడా – యన్.టి.ఆర్. లాభనష్టాలు నాకక్కరలేదు. ఆ పాత్ర నటించాలనుంది అంతే అన్నారు. కొంచెం వయసు కనిపించినా అనితరసాధ్యంగా పోషించారు. ప్రివ్యూ వేసినప్పుడు కవిత వాసన ఎరగని ఒక ఇల్లాలు “ఆ రోజులు అంత వైభవంగా వుండేవన్న మాట” అన్నారు. కానీ సినిమా రిలీజయితే బాగుందా లేదా అని చూడ్డానికి కూడా జనం రాలేదు. యన్.టి.ఆర్ గారికి మాత్రం నచ్చింది. కౌగిలించుకుని భుజం తట్టారు. “కమర్షియల్ గా …అంత బా…” అని నసిగితే “అది మనకనవసరం బ్రదర్” అన్నారు.

రాముణ్ణి నమ్ముకుంటే అందరికీ మంచే జరుగుతుంది. ఇరవై ఏళ్ళ క్రితం తీసిన ఆయన కథ “సంపూర్ణ రామాయణం” వట్టిపోని పాడి ఆవు. అయిదేళ్ళకోసారి అమ్మి లాభం పొందేవాళ్ళం. ఆ మధ్య మా పార్ట్నర్స్ లో ఒకరు మాకు చెప్పకుండా రామాయణం సినిమాని మరో అయిదేళ్ళకి అమ్మేసి జేబులో వేసుకున్నాడు. రమణగారు ఆయన్ని నిలేస్తే – “అవును. తిన్నాను. ఏం జేస్తావ్? కోర్టుకెడితే వెళ్ళు. సివిలు కేసు హియరింగు కొచ్చేసరికి నువ్వైనా వుండవు. నేనైనా వుండను. ఈ లోగా మరిన్ని మాట్లు అమ్ముకుంటాను” అని హామీ ఇచ్చారు. అంటే – రాముడు పాపం ఆయనకు అవసరమైన సొమ్ము జతపరిచాడు. మాకు కోర్టు వ్యవహారాల గురించి జ్ఞానమూ ప్రసాదించాడు.



1993లో నాకిష్టమయిన ‘మిస్టర్ పెళ్ళాం’ తీశాం. నా అభిమాన దర్శకుడు విశ్వనాథ గారు ” ఆ రాజేంద్రప్రసాద్ బాగా చేస్తాడండీ” అని మెచ్చుకున్న సినిమా. బెస్ట్ ఫిల్మ్ గా నంది అవార్డు, నేషనల్ అవార్డు కూడా వచ్చాయి. ఆమనికి ఉత్తమ నటి అవార్డు వచ్చింది. నంది అవార్డుల ఫంక్షన్ కి వచ్చినపుడు గౌని మోడ్రన్ హైర్ స్టైల్ లిప్ స్టిక్లతో వచ్చిన ఆమెని చూసి జ్యూరీలో ఒకరైన వాణిశ్రీ గారు – నువ్వు తెలుగు ఇల్లాలిగా వేషం పండించావని అవార్డి ఇస్తే ఇదేం వేషం తల్లీ” అని మందలించింది.

దీంట్లో ముఖ్యాంశం స్త్రీని కూడా పురుషులు తమతో సమానంగా చూడాలి అని. చివర బుద్ధి తెచ్చుకుని మొగాళ్ళందరూ వంగి పెళ్లాల కాళ్ళు పట్టుకుని కళ్ళకద్దుకుని – లాగేస్తారు. శిష్యా – ఇది అనంతం అంటూ.

ఆ తరవాత ‘రాంబంటు’. జీతం కూడా దక్కలేదు.

దేవుడు మేలు చేసి ఇప్పటి దాకా లాస్తుది ‘రాధా గోపాళం’ . మొగుడూ పెళ్ళాం సమానం కానీ మొగుడు కాస్త ఎక్కువ సమానం అన్న ది ఇతివృత్తం - చాలా సరదా అయిన సినిమా. సరదాగా ఉండే శృంగారం ముగుడూ పెళ్ళాల మధ్యే అయినా పిల్లలున్న బ్రహ్మచారులు కొందరు కోప్పడ్డారు.
అవండీ 75 సంవత్సరాల తెలుగు చిత్ర యజ్ఞంలో మేము వ్రేల్చిన సమిధలు.

‘మేము ‘ అంటే …..

ఓ జమీందారీ గ్రామంలో ఓ రైతుకి ఒకే ఆవుండేదిట. నీదగ్గర పాడి ఎంత అని అడిగితే దొరగారివీ నావీ కలిపి వందా అనేవాట్ట. ‘మేమూ అంటే 99 ఆవులూ రమణ గారివి.


భగవంతం: అంతరిక్షపు వీధిలో ఎదు…

నాగరాజ్: ఓ చక్కని సినిమా గురించ…

సూర్య ప్రకాష్ జోశ్యుల: చాలా కాలం క్రితం చూసిన…


## నవతరంగం రచయితలు


అతిథి
అరిపిరాల సత్యప్రసాద్
కొత్తపాళీ
గీతాచార్య వేదాల
చక్రధర్
జోశ్యుల సూర్యప్రకాశ్
హరికృష్ణ మామిడి
మేడేపల్లి శేషు
రాకేశ్వర రావు
రాజశేఖర్
రాజేంద్ర కుమార్ దేవరపల్లి D
ఆనంద్ వారాల
వెంకట్ ఉప్పలూరి
వెంకట్ శిద్దారెడ్డి
శంకర్ కేశనకుర్తి
సైఫ్ అలీ గోరే సయ్యద్
సౌమ్య
మహేశ్ కుమార్ K
పూర్ణిమ తమ్మిరెడ్డి
Snigdha Nanduri
V Chowdary Jampala


## విషయసూచిక


చలన చిత్రోత్సవాలు (156)
అవార్డులు (45)
చూడదగ్గ చిత్రాలు (77)
డైరీ (19)
ఫిల్మ్ క్లబ్ (22)
ఫిల్మ్ మేకింగ్ (59)
ఎడిటింగ్ (10)
దర్శకత్వం (28)
సినిమాటోగ్రఫీ (24)
ఫిల్మ్ స్టడీస్ (288)



బాపు రమణ ల స్కెచ్-అన్వర్


రమణ గారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ…నవతరంగం పాఠకులు, సభ్యులు మరియు రచయితలు.

ఈ సీరీస్ లోని మిగిలిన వ్యాసాలు

మా సినిమాలు:బాపు- ఆరవ భాగంఒ పేద హృదయపు ప్రేమ కథ

**Share this:** Tweet 1 Like 15 Share 0

0



Add a comment...

Post to Facebook Posting as Bhamidipati Phani Babu (Not you?) Comment

Facebook social plugin

## ఇవి కూడా చదవండి:



మా సినిమాలు:బాపు-



మా సినిమాలు:బాపు-



మా సినిమాలు:బాపు-



మా సినిమాలు:బాపు-



మా సినిమాలు:బాపు-



సితార



### అతిథి

నవతరంగం సభ్యులు కాని వారు ప్రచురించిన వ్యాసాలు అతిథి వ్యాసాలుగా కనిపిస్తాయి అంతే కానీ అతిథి అంటూ ఒక వ్యక్తి ఎవరూ లేరు.

→ అతిథి

« మా సినిమాలు:బాపు- ఆరవ భాగం

ఐదవ జాతీయ డాక్యుమెంటరీ చలనచిత్రోత్సవం »

చిత్ర చరిత్ర (20)
ప్రముఖులు (241)
పరిచయం (108)
ముఖాముఖి (19)
వ్యాసాలు (97)
సినిమా సాహిత్యం (25)
సినీ ఉద్యమాలు (32)
పరిచయం (10)
సినిమాలు-దర్శకులు (13)
రన్నింగ్ కామెంట్రీ (390)
అభిప్రాయాలు (203)
పాపకార్న్ (6)
లంకెలు (30)
వార్తలు-ప్రకటనలు (161)
వివిధ (71)
డాక్యుమెంటరీ సినిమా (13)
సంగీతం-సాహిత్యం (33)
ఆడియో/వీడియో (10)
వ్యాసాలు (23)
విశ్లేషణ (132)
ప్రపంచ సినిమా (79)
భారతీయ సినిమా (58)
వీడియో (18)
పూర్తినిడివి సినిమా (4)
లఘు చిత్రాలు (5)
సమీక్ష (489)
ప్రపంచ సినిమా (137)
అమెరికా (63)
ఇంగ్లండ్ (13)
ఇటలీ (5)
ఇతర ప్రపంచ బాషలు (18)
ఇరాన్ (3)
కొరియా (3)
చైనా (1)
జపాన్ (14)
జర్మనీ (5)
పోలాండ్ (2)
ఫ్రెంచ్ (7)
స్పెయిన్ (2)
హంగరీ (2)

Ads not by this site

## 10 Comments

**సుజాత!(మనసులో మాట)**
OCT 30, 2008 @ 08:34:33
REPLY

అప్పుడే చివరి భాగమా ! చదువుతుంటే హాయిగా రైల్లో కిటికీ పక్కన కూచుని పుస్తకం చదువుతున్నట్టుంది.

పెళ్ళి పుస్తకం గురించి ఒక చిన్న ముచ్చట ఎక్కడో ఒక పుస్తకంలో చదివాను. పెళ్ళి సీన్లో దివ్యవాణి బుగ్గ మీద చుక్క మరీ గుండ్రంగా ఉండటం చూసి బాపు గారు అనుమానించి వచ్చి చెక్ చేస్తే అది కాస్తా నల్ల బొట్టు బిళ్ల స్టిక్కరు. దానితో ఆయన దివ్యవాణి మీద మండిపడి అది పీకేసి కాటుక చుక్క వేలితో పెట్టించారట. నిజానికి కాటుకని కుడిచేతి ఉంగరం వేలికి అద్దుకుని పెట్టిన చుక్కతో (చుక్క మరీ గుండ్రంగా ఉండకూడదు, కొంచెం చెరిగి ఉంటే ఇంకా అందం)బుగ్గకీ, బుగ్గ తాలూకు పెళ్ళి కూతురుకీ ఎంత అందం వస్తుందీ? సహజత్వానికి బాపు పెద్ద పీట వేస్తారనడానికి చిన్న ఉదాహరణ ఇది.

మేము అంటే…భలే ఉంది.



*pappu*
OCT 30, 2008 @ 09:33:09
REPLY

“మేము అంటే”…ముళ్ళపూడి లక్ష్మీనారాయణా…సత్తిరాజు వెంకటరమణా…కాదు కాదు…ముళ్ళపూడి సత్తిరాజేమోలే…లేకపోతే లక్ష్మీనారాయణ వెంకటరమణేమో…అంతే…అంతే అదే నిజం.. ఈ జీవితానికి ఇది చాలు బాపూ…రమణా…

*Sree*
OCT 30, 2008 @ 20:40:20
REPLY

బాపు, రమణ గారి సినిమాల మీద చాలా మంచి విషయాలు చెప్పారు.

*Arvindrishi*
NOV 13, 2008 @ 12:36:40
REPLY

enta baagaa raasaroo…appude ipoindaa anipinchindi…boledanni telugu kaburlu…publish chesinanduku meeku thanks…

*KRISHNA*
NOV 16, 2008 @ 11:28:21
REPLY

ఓ జమీందారీ గ్రామంలో ఓ రైతుకి ఒకే ఆవుండేదిట. నీదగ్గర పాడి ఎంత అని అడిగితే దొరగారివీ నావీ కలిపి వందా అనేవాట్ట. ‘మేమూ అంటే 99 ఆవులూ రమణ గారివి. exlent ur friend ship.

**రానారె**
JAN 28, 2009 @ 22:15:37
REPLY

ఈ లోగా మరిన్ని మాట్లు అమ్ముకుంటాను” అని హామీ ఇచ్చారు. జీవితంలో దేన్ని క్లోజప్‌లో చూడాలో దేన్ని లాంగ్‌షాట్‌లో చూడాలో తెలిసిన మహానుభావులు. వారు రాసింది సినిమాల గురించయినా మరి దేనిగురించయినా ఆ రాతల్లో కనిపించేదిదే. సెనరులు.

**రానారె**
JAN 28, 2009 @ 22:17:59
REPLY

ఈ లోగా మరిన్ని మాట్లు అమ్ముకుంటాను” అని హామీ ఇచ్చారు. జీవితంలో దేన్ని క్లోజప్‌లో చూడాలో దేన్ని లాంగ్‌షాట్‌లో చూడాలో తెలిసిన మహానుభావులు. వారు రాసింది సినిమాల గురించయినా మరి దేనిగురించయినా ఆ రాతల్లో కనిపించేదిదే.

సెనరులు,


భారతీయ సినిమా (354)
- ఇతర భాషలు (7)
- కన్నడ (6)
- తమిళం (23)
- తెలుగు (182)
- బెంగాలీ (8)
- మలయాళం (6)
- హిందీ (118)

Events (5)
Lead (242)

రానారె

*vinay*

**APR 14, 2009** @ 12:41:48

REPLY

bagunnayi anni bhaagaalu............
thx

*Vasu*

**NOV 07, 2009** @ 06:59:40

REPLY

ఈ రోజే చూసా ఈ వ్యాసాలు. మొత్తం అన్నీ చదివేవరకూ ఆపాలని పించలేదు. ఎంత చక్కగా చెప్పారో. అన్ని సినిమాలు తీసినా, ఎంత చేసినా, పేరంతా రమణ గారికే ఇచ్చారు. ఎంత హంబల్ బాపు గారు.

*Sandeep*

**MAR 04, 2011** @ 01:35:54

REPLY

రమణగారు మనకు లేకపోవడం మన దురదృష్టం. సునాయాసమరణం పొందడం ఆయన అదృష్టం. ఇకపై తెలుగు భాషను ఎవరు ఆదుకుంటారో...

## Leave a Reply

Enter your comment here...


## నవతరంగం-సిరీస్

- అడూర్ తో ముఖాముఖి
- జాతీయ చలనచిత్ర పురస్కారాలు
- డాక్యుమెంటరీ సినిమా
- తెలుగు సినిమా దశ, దిశ
- నవతరంగం-ఫిల్మ్ స్టడీస్
- పిల్లిని-రక్షించండి
- ప్రపంచ చిత్ర చరిత్ర
- మా సినిమాలు:బాపు
- మొదటి సినిమా
- సినిమాటోగ్రఫీ

## మీ మాట

- Telugu Cinema News on ఫోకస్-2008
- సుజాత on Lucia – స్వప్న జీవితం
- Srinivas on బూతు చిత్రాలు - మరో సమానాంతర సినిమా!
- Indian Minerva on Lucia – స్వప్న జీవితం
- సత్య on Lucia – స్వప్న జీవితం
- sivajikcvag@gmail.com on Ugetsu-సినిమా సమీక్ష
- umamaheswar on కథానాయికల కథ
- భగవంతం on Grave of the Fireflies
- నాగరాజ్ on ఏక్ డాక్టర్ కీ మౌత్
- సూర్య ప్రకాష్ జోశ్యుల on As it is in Heaven

## తాజా వార్తలు

- వియోగ వేదనల – Brief Encounter: సలపరింతల గాయము, సాంత్వనల లేపనమూ!
- Lucia – స్వప్న జీవితం
- బెర్గ్ మెన్ ' వైల్డ్ స్ట్రా బెర్రీస్
- The Cabinet of Dr Caligari – సమీక్ష
- జర్మన్ సినిమాలు-భావవ్యక్తీకరణ వాదం
- Midnight in Paris
- Werckmeister Harmonies – ఒక చింతన
- కెంజి మిజోగుచి – పరిచయం
- Beyond the Hills – విశ్వాసాలకి ఆవలివైపు
- Children of Heaven

## Top Posts & Pages

- వియోగ వేదనల - Brief Encounter: సలపరింతల గాయము, సాంత్వనల లేపనమూ!
- Lucia - స్వప్న జీవితం
- బూతు చిత్రాలు -మరో సమానాంతర సినిమా!
- Watch Movies Online
- సినిమాటోగ్రఫీ - 3
- 'మహేశ్ బాబు పూజారిని రక్షించుట' అనబడు స్క్రీన్ ప్లే విధానం-STC-2
- Midnight in Paris
- సినిమాటోగ్రఫీ – 4
- మనకు తెలియని మన ఘంటసాల
- Sansho Dayu

© నవతరంగం 2013
Powered by WordPress • Themify WordPress Themes

:)

Ads not by this site